

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఉత్తరాంధ్ర**

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 21-7-2025 పేజీలు: 17







# 100 కోట్ల మోసం

## బాధితులకు శఠగోపం..!

- బోర్డు తిప్పేసిన మ్యాక్స్ సంస్థ
- స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ మాయ
- 2500 మంది వద్ద డిపాజిట్లు సేకరణ
- భారీగా ఆస్తులు కూడగట్టిన సొసైటీ ప్రతినిధులు
- సమయానికి డబ్బులు చెల్లించకపోవడంతో అనుమానాలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు
- కొందరు నిందితుల అరెస్టు రిమాండ్ కు తరలింపు
- 12 మంది కోసం గాలింపు చర్యలు

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

అధిక వడ్డీలు ఆశ చూపి సొసైటీల పేరుతో జనాలను మోసం చేస్తున్న సంస్థలు ఎక్కువయ్యాయి. ప్రజలు కూడా వారి మాటలను గుడ్డిగా నమ్మి అధిక వడ్డీ వస్తుంది అనే అత్యాశతో భారీ మొత్తంలో డబ్బులు డిపాజిట్లు చేయడం కూడా జరుగుతుంది. కొన్నాళ్లపాటు సజావుగా వడ్డీలు చెల్లిస్తున్న సదరు సొసైటీలు కొంతకాలానికి బోర్డులు తిప్పేసి రాత్రికి రాత్రే పరారవుతున్నారు. తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు తర్వాత లబోదిబోమంటున్నారు. పోలీసులను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులు చేస్తున్నారు. నా జాగా విశాఖలో మ్యాక్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఇలాగే విశాఖ ప్రజలను మోసం చేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. విశాఖపట్నం పరిధిలోని చాలామంది ఈ సొసైటీని నమ్మి పెద్ద ఎత్తున డిపాజిట్లు చేశారు. తీరా ఆ సొసైటీ తమను మోసం చేసిందని తెలిసి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఈ సొసైటీ కి సంబంధించిన కొందరిని అదుపులోకి తీసుకున్నారు.

ఈ సొసైటీ కీలక వ్యక్తి గా వ్యవహరించే ప్రధాన నిందితులు పరారీ లో ఉన్నాడు. ఇక వివరాల్లోకి వెళితే.. రాజ్యాంగ కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన పేరుతో కోఆపరేటివ్ సొసైటీ స్థాపించి వందల మంది దగ్గర డిపాజిట్లు తీసుకున్నారు. ఆ వెంటనే బోర్డు తిప్పేయడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఐఆర్ఎస్ మాజీ అధికారి కటికల శివభాగ్యారావు 2008లో స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీని స్థాపించారు. దీన్ని స్నేహ మ్యాక్స్ అని కూడా అంటారు. ఇచ్చిన డబ్బుకి 12 శాతం వడ్డీ ఇస్తామని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉద్యోగులు సహా పలువురిని నమ్మించి డిపాజిట్లు సేకరించారు. విశాఖ పరిసర ప్రాంతాల్లోనే సుమారు 2,500 మంది నుంచి రూ.100 కోట్లు డిపాజిట్లుగా రాబట్టారు. ప్రారంభ రోజుల్లో వడ్డీ సక్రమంగా చెల్లించి, ఆ తర్వాత మెల్లగా కార్యకలాపాలు తగ్గించుకుంటూ వచ్చారు. దీంతో ప్రజలకు అనుమానం కలిగింది. వారు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ డిపాజిటర్లు డిమాండ్ చేసినా ఫలితం లేదు. దీంతో మోసపోయామని గమనించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. (తరువాయి 2వ పేజీలో)

# భారీగా విదేశీ మద్యం పట్టివేత

- 18 లక్షల విలువ చేసే 220 బాటిళ్లు స్వాధీనం
- పోలీసుల అదుపులో నిందితుడు

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

ఇటీవల విశాఖలో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఎటువంటి లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి ఈ విదేశీ మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. గతంలో ఇలా విదేశీ మద్యం విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం జరిగింది. ఇటువంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్టులు చేస్తున్నప్పటికీ బెయిల్ పై బయటకు వచ్చి పోలీసులు అంటే ఎటువంటి భయం లేకుండా మళ్లీ అదే పని చేస్తున్నారు. మళ్లీ పోలీసులకు పట్టుబడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఈ విదేశీ మద్యం అక్రమ మార్గాల ద్వారా విశాఖ నగరానికి తరలించి గుట్టుచప్పుడుగా వీటిని విక్రయిస్తున్నారు. తాజాగా ఓ వ్యక్తి విదేశీ మద్యం అమ్మకాలు చేస్తూ పట్టుబడ్డాడు. పోలీసులకు అందిన ముందస్తు సమాచారంతో విదేశీ మద్యం విక్రయిస్తున్న తిరుపతి వెంకటేశ్వర రామ్ పిళ్ళై ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి స్వాధీనం చేసుకున్న తొమ్మిది బాక్సులలో 34 బ్రాండ్లకు చెందిన 220 విదేశీ



మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు నగరంలో ఒక రూమును అద్దెకి తీసుకుని ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. గతంలో కూడా నిందితుడు విదేశీ మద్యం అమ్మకాలు చేస్తూ పోలీసులకు పట్టు పడడం జరిగింది. అయినప్పటికీ కూడా మళ్లీ అదే రీతిలో అదే వ్యాపారం కొనసాగించడం ప్రారంభించాడు. లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి ఈ విదేశీ మద్యం కొనుగోలు చేసి వాటిని విశాఖ తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు ఈ 20020 విదేశీ మద్యం బాటిళ్లను చెన్నై నుంచి తీసుకువచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్ల విలువ సుమారు 15 లక్షలు ఉంటుందని భావిస్తున్నారు. (తరువాయి 2వ పేజీలో)

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక



- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, జులై 21, మేజర్ న్యూస్:** 21వ తేదీన అనగా సోమవారం విశాఖ పట్నం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ (తరువాయి 2వ పేజీలో)

# ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన అధికారులు.!




2వ పేజీలో

**సొసైటీలో ఎరువులు పంపిణీతో బట్టబయలైన వర్గ విభేదాలు.!**

**వర్గ విభేదాలతో ఒక సొసైటీలో ఎరువులు అమ్మకాలు నిలిపివేత.!**

(మొదటి పేజీ తరువాయి)

## 100 కోట్ల మోసం

నిబంధనలకు విరుద్ధంగా సొసైటీ ప్రతినిధులు సొంత ఆస్తులు పెంచుకున్నారు. ఆ సంస్థలోని డైరెక్టర్లు, సిబ్బంది కలిసి ఖాతాదారులను మోసం చేశారని కొందరు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వీరిలో కొందరు దువ్వాడ, ద్వారకానగర్ పోలీసులకు ఆశ్రయించారు. కేసు నమోదు చేసి వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సంస్థ ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, డైరెక్టర్లు గూడూరు సీతామహాలక్ష్మి, ఎల్.విశ్వేశ్వరరావు, ఉండవల్లి శ్రీనివాసరావు, ఎకౌంటెంట్ ధనలక్ష్మిల సహా మేనేజర్ రంగారావును అరెస్టు చేశారు. ఈ సొసైటీ ఛైర్మన్ శివభాగ్యారావు పరారీలో ఉండగా మరో 12 మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని జిల్లా కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

## భారీగా విదేశీ మద్యం పట్టివేత

నిందితుడు నుంచి మద్యం బాటిళ్ల పాటు రూ.4310 లు, ఒక ద్విచక్ర వాహనం అలాగే సెల్ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయవద్దు..

లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయవద్దని పోలీసులు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సరే విదేశీ మద్యం అమ్మకాలు చేసిన అలాగే నిల్వచేసిన అక్రమ మార్గంలో రవాణా చేసిన అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా సరే పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే వారికి అరదండాలు తప్పవని అంటున్నారు.

అటువంటి వారిపై ఇప్పటికే నిఘా పెట్టినట్లు పోలీసులు చెబుతున్నారు.

ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారు ఎవరు కూడా పోలీసుల నుంచి తప్పించుకోలేరని తెలియజేస్తున్నారు.

## పరిష్కార వేదిక

తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగు తుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసు కు రావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర రేషన్ డీలర్స్ ఉపాధ్యక్షులుగా చౌక్కావు



**రామభద్రపురం, జూలై 21, మేజర్ న్యూస్:** రాష్ట్ర రేషన్ డీలర్స్ ఉపాధ్యక్షులుగా రామభద్ర పురంనకు చెందిన డీలర్ చౌక్కావు రామారావు ఎన్నిక య్యారు. ఈ మేరకు ఆదివారం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లాకు చెందిన రాష్ట్ర కార్యదర్శి కొనదం ఉమా శంకరరావును కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీలర్ల ఉపాధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ డీలర్లు ఎన్నాళ్ల నుంచో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి శక్తి వందన లేకుండా పనిచేస్తానన్నారు. అలాగే ప్రస్తుతం డీలర్లకు ఇస్తున్న కమిషన్ తక్కువగా ఉండడంతో డీలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస రేట్లు పెంచేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈయన ఎన్నికపై పలువురు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు.

## తల సేమియారన్‌లో పాల్గొన్న గౌరీనాయుడు

### ప్రత్యేకంగా అభినందించిన నారా భువనేశ్వరి, కరణం మల్లీశ్వరి




**లక్కవరపుకోట, జూలై 20, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్కే బీచ్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించడం కోసం శనివారం సాయంత్రం నిర్వహించే తల సేమియా రన్ మెగా ఈవెంట్ కార్యక్రమంలో కిత్తన్నపేట యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఏపీ స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉండే తల సేమియా బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తం అందించడం, ఈ వ్యాధి పై ప్రజల్లో చైతన్యం కలిగించిన లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని గౌరీ నాయుడు తెలిపారు. విశాఖ ఆర్కే బీచ్ లో నిర్వహించిన 3 కె రన్ విద్యార్థి సమూహానికి టీం లీడర్ గా వ్యవహరించినట్లు గౌరీ నాయుడు తెలిపారు. సాహితీ సంస్థల ప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు, కళాశాల విద్యార్థులతో కలిసి తల సేమియా వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించడంలో గౌరీ నాయుడు కీలకపాత్ర పోషించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, సీఎం సతీమణి నారా భువనేశ్వరి మహిళా సాధికారతకు పేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడం లాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గౌరీనాయుడు కొనియాడారు. శనివారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ సీఎం సతీమణి నారా భువనేశ్వరి, ఢిల్లీ క్రీడా విశ్వవిద్యాలయం ఉపకులపతి, ప్రముఖ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి, హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ రాజేంద్ర కుమార్, విశాఖ మున్సిపల్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు గౌరీ నాయుడుని ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసించారు.

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి



**రామభద్రపురం, జూలై 21, మేజర్ న్యూస్:** కేంధ్రప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ఉద్యోగులకు, కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని సీఐటీయు కార్యదర్శి కె. సురేష్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం సీఐటీయు మండల సమన్వయకమిటీ కార్యదర్శి బలసా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్కు కొమ్ముకాసే విధంగా దేశ సంపదను దోచిపెడుతోందని విమర్శించారు. ఇప్పటికే లేబర్కోడ్తో కార్మికులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ ఛార్జీలు అమాంతం పెంచారని తెలిపారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయకుండా వారి శ్రమని దోపిడీ చేశారని ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని, నిత్యవసర ధరలు అమాంతం పెరుగుతున్న అదుపుచేసే స్థితిలో లేరని అన్నారు. వీటిపై సీఐటీయు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా పోరాటాల మండల కన్వీనర్గా బలసా శ్రీను, కోకన్వీనర్లుగా జి.కుమారి, జి.అరుణ, మరో 17 మంది కమిటీ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రాధ, వెంకీ, కళావతి, రామకృష్ణ, భవానీ, శ్యామలతోపాటు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన అధికారులు .!



- సొసైటీలో ఎరువులు పంపిణీతో బట్టబయలైన వర్గ విభేదాలు.!
- వర్గ విభేదాలతో ఒక సొసైటీలో ఎరువులు అమ్మకాలు నిలిపివేత.!
- అధికార పార్టీలో చిచ్చు పెట్టిన సొసైటీ ఎరువులు.!
- ఎప్పుడూ లేనంతగా ఎరువులు పంపిణీపై విమర్శలు.!
- ప్రతి పక్ష పార్టీ బలోపేతానికి బాటలు వేస్తున్న అధికార పార్టీ.!

**మెరకముడిదాం, జూలై 20, మేజర్ న్యూస్:** చెరపకురా! చెడేవు! అన్న పెద్దలు సామెత ఇప్పుడు అధికార పార్టీలో కొందరు అనుసరిస్తున్న నిరంకుశ పోకడలకు అన్వయించక తప్పదు. ఇందులో రెండు రకాలు ఉన్నాయి. ఒకటి నామినేటెడ్ పదవులు పొందిన వారు. పదవులు పొందనివారు. అనేక విషయాల్లో ఇదే ఇప్పుడు పార్టీని పుట్టు ముంచే స్థాయికి తీసుకు వచ్చిందని పార్టీ కేడర్ లో బహిరంగంగానే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే విషయం ఒకరిద్దరులో కాదు, ఆ పార్టీలో మెజారిటీ నాయకులు అభిప్రాయంగా ఉంది." ఇలాంటి సంఘటనలు పార్టీలో అనేకం ఉన్నాయి. అవన్నీ లోలోనే దిగ మింగుకొని, మెజార్టీ కేడరు అదును చూసి దెబ్బకొట్టేందుకు సమయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో పుండు మీద కారంలా సొసైటీలో ఎరువులు పంపిణీ లో కొన్ని సొసైటీల అత్యుత్సాహం పార్టీలో కొత్త ముసలం తెచ్చి పెట్టింది. ఇక వివరాల్లోకి వెళితే, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పంపిణీ జరుగుతున్న ఎరువులు అధికార పార్టీలో కాక రేపుతున్నాయి." ఆర్బీకేలుకు ఎగనామం పెట్టి పరపతి సంఘాలకు ఎరువులు తెచ్చి రాజకీయంగా పరపతిని పెంచుకొని తద్వారా ఎన్నికలలో లబ్ది పొందాలని అధికార పార్టీ నాయకులు పడిన తాపత్రయం మొదటికే మోసం తెచ్చింది." మండల వ్యవసాయ అధికారిని శ్రావణి తేజ "ను అడ్డం పెట్టుకొని అటు అర్బికేలు ను నిర్వీర్యం చేసేసారు. ఆర్బీకేలుకు ఎరువులు రాకుండా అధికారులతో అడ్డు కట్ట వేసేసారు. రైతులను నట్టేట ముంచారు. ఆర్బీకేలుకు ఎరువులు రాకుండా, రాజకీయంగా సొసైటీలు కు పెద్ద ఎత్తున ఎరువులు తెచ్చుకొని, పంపకం కుదరక సొంత పార్టీలో నే విభేదాలను రేపారని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ ఎరువులు పంపిణీ పుణ్యమా అని ఇన్నాళ్లు లోలోన ఉన్న వర్గ విభేదాలు కట్టలు తెంచుకొని బయటకు వచ్చేశాయి. మండలం లో అధికార పార్టీలో ఉన్న ఈ వర్గ విభేదాలు తారాస్థాయికి చేరిన నేపథ్యం లో ఇప్పుడెందుకులే స్థానిక ఎన్నికల్లో చూసుకుందాంలే అని గుమ్మనంగా ఉన్నారు. ఈ విమర్శలు కారణంగానే ఒక సొసైటీలో ఎరువులు పంపిణీ నిలిపివేసినట్లు తెలియ వచ్చింది. ఇంకో సొసైటీలో విమర్శలను పక్కన పెట్టి అంతా నా ఇష్టం అంటూ, ఎరువులు పంపిణీ చేస్తూన్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. "పుండు మీద కారం చల్లినట్లు" ఈ చేష్టలు పార్టీలో ప్రాధాన్యత ఇప్పటికే లోలోన రగులుతున్న గాయాలపై కారం చల్లి, అగ్నికి ఆజ్యం పోసేటట్లు ఉన్నాయని గుస గుసలు వినిపిస్తున్నాయి. అప్పటిలో విమర్శలను సద్విమర్శలుగా తీసుకోలేని కారణంగా మండలంలో మూడొంతుల రెండొంతుల మెజారిటీతో దేదీప్యమానంగా వెలిగిన ఇప్పటి ప్రతి పక్ష పార్టీ ఓటమిని చవి చూసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ పార్టీ పచ్చాతంతో అధికార పార్టీ లో జరుగుతున్న ప్రతీ అవకాశాన్ని అంది పుచ్చుకోవడానికి పథక రచన చేస్తోంది. ఎక్కడ పోయిందో అక్కడే వెతుక్కునే పరిస్థితిలో ప్రతి పక్షం కొంత మేర సఫలీకృతం అయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రైతులతో పెట్టుకొని ఇంత వరకూ బాగుపడిన దాఖలాలు లేవని గ్రహించి ఇప్పటికైనా రైతులకు పట్టుకొమ్మ గా ఉన్న ఆర్బికేలకు ఎరువులు తెచ్చి రైతులను ఆదుకోవాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4 కుటుంబాలకు ఆర్థిక సహాయం



**రావికమతం, జూలై 20, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాలకు చెందిన నాలుగు కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 5 లక్షల 83వేల 528 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు ఆదివారం అందజేశారు. చోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తట్టబంద గ్రామానికి చెందిన నమ్మి అప్పారావుకు వెన్నుపూసకు ఆపరేషన్ నిమిత్తం2 లక్షల18 వేల, 290 రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో మరణించిన గర్ణికం గ్రామానికి చెందిన ఆర్లే నూకరాజు భార్య చిన్నమ్మలకు 1 లక్ష 24 వేల 015 రూపాయల చెక్కును ఇచ్చారు. పొన్నవోలు గ్రామానికి చెందిన ముచ్చకర్ల వరహాలమ్మకు శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష 20 వేలు చెక్కును అందజేశారు. మరుపాక గ్రామానికి చెందిన వి సత్యలక్ష్మి కి వైద్య సహాయం నిమిత్తం 1 లక్ష 21 వేల 223 రూపాయల చెక్కును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మరుపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జెర్రిపోతుల రాంబాబు ఎంపీటీసీ సూర్యనారాయణ, గొర్లె శ్రీనివాసరావు , తట్టబంద ఎంపీటీసీ శేషుబాబు, గర్నికం గ్రామానికి చెందిన విశాఖ డైరీ అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి అధిక లోడుతో నడిచే వాహనాల వలన బ్రిడ్జిలకు ప్రమాదం

## - తాళ్లపాలెం నర్సీపట్నం రోడ్డులో మరమ్మతుకు గురైన బ్రిడ్జిని పరిశీలించిన కూటమి నాయకులు



నర్సీపట్నం, జూలై 20, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్మించిన రోడ్లు, వంతెనలపై పరిమితికి మించిన లోడ్‌తో వాహనాలు తిరగకుండా చర్యలు తీసుకోవాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. తాళ్లపాలెం – నర్సీపట్నం రహదారిలో, జాతీయ రహదారికి సమీపంలో ఉన్న మరమ్మతులకు గురైన వంతెనను, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలతో కలిసి స్పీకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీమవరం వద్ద ఉన్న ఈ వంతెనను సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో ఆన్ రాక్ సహా పలు పరిశ్రమల వాహనాలు అధిక లోడుతో ఈ వంతెన మీదుగా తిరుగుతున్నాయని, దీనిపై పలు మార్లు హెచ్చరించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన చర్యల కారణంగానే వంతెన బలహీనపడిందని తెలిపారు. హుదూద్ తుఫాన్ అనంతరం రూ.49 కోట్లతో తాళ్లపాలెం – నర్సీపట్నం రోడ్డును నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో ఈ రహదారిపై మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. అయితే, రోలుగుంట, శరభవరం నుంచి విశాఖ పోర్టుకు తరలించే రాయితో భారీ వాహనాలు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఇది ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చేసే విధంగా పరిశ్రమల యాజమాన్యాల వ్యవహారం కిందకు వస్తుందన్నారు. ఇటువంటి విషయాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాలుగు రోజుల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆ సమావేశంలో పోలీసు, రవాణా, మైనింగ్, రోడ్లు భవనాల శాఖలతోపాటు ఆన్ రాక్ ప్రతినిధులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొంటారని పేర్కొన్నా రు. ఈ సమావేశంలో నిబంధ నల మేరకు బరువు కలిగిన వాహనాలు మాత్రమే ఈ వంతెనలపై ప్రయాణిం చాలి. అధిక లోడ్‌తో ప్రయాణిస్తే, సంబంధిత వాహనాలను సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, వంతెన బలహీనంగా మారడంతో ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. వంతెన పూర్తిగా దెబ్బతిన్నా, రాకపోకలకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. అందుకే భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించాలనీ, సాధారణ వాహనాలకే వంతెనపై ప్రయాణం అనుమతించాలన్నారు. ఇది అంతర్రాష్ట్ర రహదారులను కలిపే ప్రధాన రహదారి కావడంతో తాళ్లపాలెం నుంచి చింతపల్లి వరకు విస్తరణ అవసరమని అన్నారు. దీనికై గౌ. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చొరవ చూపించాలని కోరారు. కేంద్ర నిధులతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశముందని వెల్లడించారు.

ప్రముఖ పరిశ్రమల యాజమాన్యాలు ప్రభుత్వ నిర్మాణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## చెట్లను నరికిన అజ్ఞాతులు : ఎస్సీ జెడ్ కాలనీ పచ్చదనంపై ఘోర దాడి



**అచ్చుతాపురం, జూలై 20, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఎస్సీ జెడ్ కాలనీ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను విచక్షణ లేకుండా నరికేసిన ఘోర ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన స్థానికుల మధ్య తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇప్పటికే ఫార్మా కంపెనీల వల్ల గాలి, నీటి కాలుష్యం బాగా పెరిగి ఇబ్బంది ఎక్కువగా ఉన్న సమయంలో, చెట్లను కూడా నరికేయడం గ్రామస్థుల ఆందోళనను మరింత పెంచింది. గ్రామ చుట్టుపక్కల ఉన్న చెట్లు పర్యావరణ పరిరక్షణలో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని వారు గుర్తిస్తున్నారు. కాలుష్యాన్ని నియంత్రించడంలో చెట్లు సహాయపడ తాయని స్థానికులు చెబుతున్నారు. అయితే, ఈ చెట్లను ఎవరి అనుమతితో నరికారనే విషయం స్పష్టంగా తెలియకపోవడంతో, పంచాయతీ మరియు స్థానిక అధికారుల మౌనం గ్రామస్థుల ఆగ్రహానికి కారణమైంది. చెట్ల నరకంతో పర్యావరణం మరింత దెబ్బతినబోతోందని, ఊపిరి తీసుకోవడం కష్టంగా మారుతున్న సందర్భంలో ఇలాంటి అక్రమ చర్యలు జరగకూడదని వారు కోరుతున్నారు. గ్రామస్థులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, పునఃవృక్షరణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## కోహన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో వాక్ ఇన్ డ్రైవ్

**పరవాడ, జూలై 20, మేజర్‌న్యూస్:** వహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఉన్న ప్రముఖ ఫార్మా పరిశ్రమ కోహన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఆదివారం కూర్మన్నపాలెం హెూటల్ సిగ్నట్లో వాక్ ఇన్ డ్రైవ్ నిర్వహించారు. పరవాడ, అచ్యుతాపురం, జగ్గయ్యపేట (ఆంధ్రప్రదేశ్) తదితర ప్రాంతాల్లో ఉన్న కోహన్స్ లైఫ్ సైన్సెస్ ఉత్పత్తి కేంద్రాల్లో ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ప్రతిభ, అనుభవం గల తాజా బీఎస్సీ అభ్యర్థుల నుండి నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీం (ఎన్ఎటిఎస్) కింద దరఖాస్తులను ఆహ్వానించారు. మొత్తం 116 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 24 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడ్డారు, అందులో 6 మంది మహిళా అభ్యర్థులు కూడా ఉన్నారని



యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వంశీధర్ (టాలెంట్ అక్విజిషన్ హెడ్), సురేష్ ( ఏపీఐ యూనిట్–1 హెచ్‌ఆర్ హెడ్), ఇతర టెక్నికల్, హెచ్‌ఆర్ టీం సభ్యులు, ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## పూసపాటిరేగలో భారీ వర్షం



పూసపాటిరేగ, జూలై 20, మేజర్ న్యూస్: వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో పూసపాటిరేగ మండలంలో భారీ వర్షం కురవడంతో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత కొన్ని రోజులుగా తేలికపాటి వర్షాలు పడుతున్నప్పటికీ ఆదివారం మధ్యాహ్నం నుంచి అతి భారీ వర్షం పడడంతో రైతులు హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సరైన వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో తాజాగా కురిసిన వర్షం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నారు. మూడు గంటల పాటు ఎడతెరిపి లేకుండా ఎటువంటి గాలులు లేకుండా భారీ వర్షం కొరవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరి నాట్లు వేసేందుకు కూడా ఈ వర్షం ఎంతో ఉపయోగంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ నుంచి అతి భారీ వర్షం కొరవడంతో రహదారులన్నీ జలమయం కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెరువులు బావులు కూడా నిండు కుండను తలపం చేయ విధంగా వర్షం పడటంతో పంటల సేద్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆధ్యాత్మిక గీతాల పోటీల విజేతలు వీరే




విజయనగరం టౌన్, జూలై 20, మేజర్ న్యూస్: ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం ,ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఆధ్యాత్మిక గీతాల పోటీలకు చక్కటి స్పందన లభించింది .దుప్పాడ లో గల శ్రీ క్షేత్రంలో జరిగిన ఈ పోటీలలో సుమారు 50 మంది చిన్నారులు పాల్గొని ఆధ్యాత్మిక గీతాలు చక్కగా ఆలపించారు. ఈ పోటీలలో సీనియర్ విభాగంలో పి. భువనేష్, ప్రియ గీత ,లక్ష్మీ సాహితీ విజేతలుగా నిలవగా ,జూనియర్స్ విభాగంలో జనహిత ,సమన్విత ,ఝాన్సీ ,జాహ్నవి ,అభి విజేతలుగా నిలిచారు. మండపాక డాక్టర్ మండపాక రవి, శారద దంపతులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో శ్రీక్షేత్రం ధర్మకర్త దుర్గా బాలాజీ ,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రవ్వ మంజు ,జి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు మాష్టారుకు ఘన సన్మానం



బొబ్బిలి, జూలై 20, మేజర్ న్యూస్: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని కోరుతూ ప్రజల మన్ననలు పొందిన ఎస్. వి. రమణమూర్తి పి ఆదివారం జెవివి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు అనునిత్యం మొక్కలను, మట్టి వినాయక బొమ్మలను ఉచితంగా పంపిణీ చేయడం రమణమూర్తి నిత్య కృషీవలుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు నిత్యం కృషీవలుడు, అందరి మనిషి,సమాజం కోసం నిరంతరం పరితపిస్తూ నిరాడంబరంగా సైన్స్, సామాజిక,వనమిత్ర బంధువు కృష్ణ దాసు గారి ని జూన్ విజ్ఞాన వేదిక సెమినార్ లో సత్కరిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ పద్మ గారు మరియు జెవివి రాష్ట్ర జిల్లా నాయకులు కె. పద్మ, పి. సత్యం నాయుడు, కర్రి సత్యనారాయణ, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ రాజ్ ఉద్యోగుల బొబ్బిలి యూనిట్ నూతన అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



బొబ్బిలి, జూలై 20, మేజర్ న్యూస్: పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల బొబ్బిలి యూనిట్ ప్రెసిడెంట్ గా బేతనపల్లి శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జిల్లా ట్రెజరర్ పి ఎం రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బొబ్బిలి ఏపి ఎన్జీఓ హోంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం బొబ్బిలి యూనిట్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులు శ్రీజిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం శ్రీరాములు వ్యవహరించారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా బి. ఉమాదేవి,వైస్ ప్రెసిడెంట్ గా బి. ఉమాదేవి, సెక్రటరీ గా పి. కృపాల్, జాయింట్ సెక్రటరీ గా సి హెచ్. రామి నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కె. ఉమా మహేశ్వర రావు, ట్రెజరర్ గా యం. గోపాల కృష్ణ, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్– 1 యం. నారాయణ రావు డిస్ట్రిక్ట్ కౌన్సిలర్– 2 గా సి హెచ్. శ్రీనివాస రావు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, బొబ్బిలి మండలంలోని పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిపిఆర్ఎంఇఎ జిల్లా అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. మురళి, ఏపిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఆవు సురేష్,స్టేట్ కౌన్సిలర్ అల్లి రమణమూర్తి ,అసోసియేషన్ ప్రెసిడెంట్, కెబి శ్రీనివాసరావు మరియు పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ మెమో 57ను తక్షణమే అమలు చేయాలి




బొబ్బిలి, జూలై 20, మేజర్ న్యూస్: 2003 ముందు నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మెమో 57ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి వారికి పాతపింఛను విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సెల్లర్ జె సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జె సి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెమో 57 ను జారీ చేసి ఏళ్ళు గడుస్తున్నా దాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు. తద్వారా 2003 కు ముందుఉద్యోగ నియామకం పొందిన ఉపాధ్యాయులు,ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 2023 జులై నుండి ఉద్యోగులకు 12 వ వేతన సవరణ జరగాల్సి ఉండగా రెండేళ్లు గడుస్తున్నా నేటికి ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయకపోవటం ఉద్యోగ,ఉపాధ్యాయుల,పింఛను దారులను తీవ్ర నిరాశకు గురిచేస్తుందన్నారు. తక్షణమే 12 వ వేతన సంఘాన్ని నియమించాలి ,2023 జులై నుండి మధ్యంతర భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 11 వ పి ఆర్ సి బకాయిలు ,ఇతర ఆర్థిక బకాయిలు సుమారు 25 వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే ఉద్యోగుల ఖాతాలకు విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు నెల నెల తమ జీతాల నుండి ఈ హెచ్ యెస్ కు కొంత జమచేస్తున్నప్పటికి చాలా రెఫరల్ వైద్యశాలలు వాటిని అమలు చేయక పోవడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన అన్యాయానికి గురికావలసి వస్తుందన్నారు. కావున ప్రభుత్వం తక్షణం స్పందించి నిబంధనల మేరకు రిఫరల్ హాస్పిటల్స్ నడుచుకొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు జీతాలు బిల్లులు అయ్యేలా పొజిషన్ ఐ డి ల సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. బోధనేతర కార్యక్రమాలు నుండి ఉపాధ్యాయులను తప్పించాలని కొత్తగా ఏర్పడిన ఆవాస ప్రాంతాల్లో పాఠశాలలు నెల కొల్పాలని కె జి బి వి లలో పనిచేస్తున్న సిబ్బందికి కనిసవేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చిన్నారావు, ఆర్ఎస్ రాజు, రమేష్, దర్శనం, శ్రీనివాస్,మోహన్ పాల్గొన్నారు.

## ఆదివారం చదవడం మా కిష్టం .. గ్రంధాలయం అంటే ఎంతో ఇష్టం



తెర్లాం, జూలై 20, మేజర్ న్యూస్: విజ్ఞానం కోసం ప్రతి ఆదివారం గ్రంధాలయం కి వచ్చి పుస్తక పఠనం చేయాలని గ్రంథాలయ అధికారి సి హెచ్. కృష్ణ మూర్తి నాయుడు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగ యువత గ్రంథాలయకు వచ్చి పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను సమకూర్చి ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా పిల్లలు జాతి పిత నేతలు మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ ఝాన్సీ లక్ష్మీబాయి వంటి జాతీయ నాయకుల పుస్తకాలను చదివి విజ్ఞాన పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వారితోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వం



నెల్లిమర్ల, జూలై 20, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రిక్తహస్తం చూపించిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. మండలంలోని మొయిదలో ఆదివారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలలో కూటమి నాయకుల మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు ఓటేస్తే అధికారం చేపట్టిన తరువాత రిక్తహస్తం చూపించారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పోరాటానికి తలొగ్గి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేసిందని చెప్పారు. గెలిచిన వంద రోజుల్లో వంద కంపెనీలు పెట్టి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే మాధవి ఎన్ని కంపెనీలు స్థాపించి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో సమాధానం ఇవ్వాలని ప్రశ్నించారు. అబద్దాలాడడంలో స్థానిక ఎమ్మెల్యే చంద్రబాబుని మించిపోయారని చెప్పారు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సూపర్ 6 హామీలు అమలు చేయకుంటే ఎందుకు ప్రశ్నించలేదని ఎద్దేవా చేశారు. వైసిపిని వీడి జనసేనలోకి చేరిన నాయకులకు ఎంత గౌరవం ఇస్తున్నారో చూస్తున్నామని చెప్పారు. వైసిపి, కూటమి ప్రభుత్వాల పాలనను ప్రజలు బేరీజే వేసుకోవాలని సూచించారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా జగన్మోహన్ పథకాలు అమలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో హస్తవ్యస్త పాలన సాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిలో పాలనను గాలికొదిలేసిందని వెల్లడించారు. వైసిపి మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, నగరపంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఎంపీటీసీ సభ్యులు పెనుమత్స సంతోషి బాబు, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, నాయకులు మత్స సత్యనారాయణ, దవళ లక్ష్మణరావు, సంచాన సూరిబాబు, మద్దిల వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశమ్మ తల్లి వారాలు



రామభద్రపురం, జూలై 21, మేజర్ న్యూస్: మండల పరిధిలోదు పులపూడి నర్సాపురం గ్రామాల్లో దేశమ్మ తల్లి వారాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు పల్లె ప్రాంతాల్లో వరి నాట్లు వేసే ముందు దేశమ్మ వారాలు చేయడం పూర్వం నుంచి ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి పసుపు కుంకుమలు చీర జాకెట్లతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు గ్రామ సర్పంచ్ వైకుంఠంవిజయ భాస్కరరావు ఆధ్వర్యంలో అమ్మవారికి దప్పులు వాయిద్యాలతో నిర్వహిస్తారు




## అరాచక పాలనతో అభివృద్ధిని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-ప్రతిపక్ష పార్టీ నేతలను భయభ్రాంతులకు గురి చేయడమే రెడ్ బుక్ లక్ష్యం -మాజీ స్పీకర్, వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస, జూలై 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా అరాచకమైన పరిపాలన కొనసాగుతుందని మాజీ స్పీకర్, శ్రీకాకుళం వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం అన్నారు. వివిధ వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పరిపాలన సాగించాల్సిన రాష్ట్ర సర్కార్ అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులకు పాల్పడుతూ పబ్బం గడుపుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు. ఆమదాలవలస పట్టణం లో ఆదివారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగించారన్నారు.ఐదేళ్ల సుపరిపాలనలో ఎన్నో అద్భుతాలకు నాంది పలికారన్నారు.2 లక్షల 50 కోట్లు రూపాయలను నేరుగా అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజానీకానికి వివిధ పథకాల కింద డి బి టి రూపంలో నగదు చెల్లింపులు చేశారన్నారు. కరోనా వంటి కష్టకాలంలోనూ ప్రజానీకాన్ని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదుకున్నారన్నారు. 1,64 వేల సచివాలయ ఉద్యోగాలుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది వాలంటీర్లు నియామకం జరిగాయన్నారు. వీటితోపాటు 2008,2012 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు, 2019లో డీఎస్సీ ద్వారా లక్షలాది ఉద్యోగ నియామకాలు జరిపారు అన్నారు. మెడికల్ అండ్ హెల్త్ తో పాటు పలు శాఖల కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం జరిగాయన్నారు. ఉద్యోగ కల్పనలో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో, నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వివిధ వర్గాల ప్రజానీకం దగా పడ్డారన్నారు. అభివృద్ధి అనే పదం కనుమరుగయ్యే దిశగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు పేరు చెబుతూనే వాటిని అమలు చేస్తామంటూ ప్రగల్బాలు పలకడం మానుకోవాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అటకెక్కాయన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడటం ప్రభుత్వంలో మానుకోవాలని హితువు పలికారు. లేనిపోని అబూత కల్పనలతో స్కాం కదలని సృష్టించి, విచారణల పేరుతో అరెస్టులు చేసి జైల్లో వేయించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయ నేపథ్యంలోనే వేధింపులకు గురి చేయటం జరిగిందన్నారు. వల్లభనేని వంశీ,పోసాని మురళీకృష్ణ ఇలా ఒక్కొక్కరిని కక్షపూరితంగానే జైల్లో పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తీవ్ర మానసిక వేధింపులకు పాల్పడుతున్న ప్రభుత్వ చర్యలకు, వారంతా బెంబెలెత్తుతున్నారన్నారు. ఇప్పటికే పలువురు డిప్యూటేషన్ల పేరుతో ఢిల్లీ బాట పడుతున్నారన్నారు. మరికొంతమంది యువ కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులు కూడా విఆర్ఎస్ తీసుకునేందుకు సిద్ధపడుతున్నారన్నారు. ఇటువంటి చర్యలు ప్రభుత్వం యొక్క చేతకానితనాన్ని తేటతెల్ల%శీ% చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి చర్యను ప్రజలు నిశితంగా గమనిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాయ మాటలు మాని, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాలని కోరారు. ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరకాలం పూర్తయిన కాలానికే రూ. 1,80,000 కోట్లు అప్పు చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో సంక్షేమానికి, అభివృద్ధికి వినియోగించిన లెక్కలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కారు చౌకగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ వర్గాలకు ధారా దత్తం చేయటం మానుకోవాలని హితువు పలికారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని విస్మరించి, రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం పరిపాలన కొనసాగితే, ప్రజలు రోడ్లెక్కి పరిస్థితి దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, గురుగుబెల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్.. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు

**ధర్మాన కృష్ణ దాస్**



**నరసన్నపేట, జూలై 20 మేజర్ న్యూస్:** రాజకీయ ప్రతీకారంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ధర్మాన కృష్ణ దాస్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శక్తిని తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోంది. మిథున్ రెడ్డి పై విధించిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవు. రాష్ట్రంలో ఉన్న న్యాయవ్యవస్థను, విచారణ వ్యవస్థలను తమ ఆధీనంలోకి తెచ్చుకుని వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులను వేధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజల మద్దతుతో ఎదిగిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అణగదొక్కడానికి తీసుకుంటున్న ఈ కుతంత్రాలు విజయవంతం కావు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి కక్ష సాధింపులు అంగీకారయోగ్యం కావు. మిథున్ రెడ్డిని తక్షణం విడుదల చేయాలని, అతనిపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, జూలై 20, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబ డుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ డానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించండి

- **గత ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించండి**
- **నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత**
- **ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**
- **ప్రతి కార్యకర్తకి గ్రామాల్లో గౌరవం పెంచేలా పార్టీ చూసుకుంటుంది**

**: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జూలై 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ఏడాదిలో ప్రజలకు చేసిన మంచి, సంక్షేమం, అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆదివారం నిమ్మాడ కార్యాలయంలో సంతబొమ్మాళి మండల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రాబాబు నాయుడు సమర్ధ నాయకత్వంలో విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజలు మనపై పెట్టిన ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని అన్నారు. 2014-19 మధ్య మంచి పరిపాలన అందించామని చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పక పోవడం వలన నష్టం జరిగిందని, 2029 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి విజయాన్ని అందుకుందామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం, ఇచ్చిన హామీలు అమలు శత శాతం పూర్తి చేశామని ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ నెలలోనే లక్షకు పైగా వితంతు పింఛన్లు అందిస్తామని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రూ. 100 కోట్లతో 160 గ్రామాల్లో వాటర్ ట్యాంక్ కట్టి తాగునీరు అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం తొలగించిన 3,5 లక్షల పింఛన్ల కూడా త్వరలో అర్హులకు అందిస్తామని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారలను తిప్పి కొట్టాలని సూచించారు. గతంలో తాను మంజూరు చేసిన అభివృద్ధి పనులు పనులు వైకాపా ప్రభుత్వం పూర్తిగా ఐదేళ్లు పట్టించుకోలేదని, వాటన్నింటినీ కూడా పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చా, తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇల్లుకు నిధులు మంజూరు కాలేదని పలు నాయకులు ప్రస్తావించగా, వాటిని కూడా మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఇప్పటికే అన్ని గ్రామాల్లో అవపమరైన మౌళిక సదుపాయాలు కల్పించామని అన్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.600 కోట్లతో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగు నీరు అందిస్తామని అన్నారు. పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం ఉంటుంది భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమము, అభివృద్ధి కూటమితోనే : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, జూలై 20, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం వార్డ్ అభివృద్ధి కోసం సుమారు 6 కోట్ల రూపాయలతో శంకుస్థాపన పనులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు , విశాఖ నగర్ మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమము, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, మన సీఎం నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ పనిచేసే విజనున్న నాయకుడని అతనితో పని చేయడం మా అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బొండా జగన్నాథం మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథుల సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగానని వారు నా వార్డులో మిగిలిన పనులకు కూడా నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేసి స్మార్ట్ వార్డ్ గా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీను, కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలు, పుర్రె సురేష్, వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, పావాడ వెంకటరమణమూర్తి, డివి అప్పారావు, డివి సూరిబాబు, వర్రే రాంబాబు, కే. శ్రీనివాస్ నాయుడు, ఆనంద్ కుమార్. పోతల కృష్ణ, జాన్ రమేష్, దాలయ్య, ఏటీయన్ మూర్తి, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, పాతవడ్లపూడి రెసిడెన్షియల్ వెల్ఫేర్ శ్రీ నిలయం అసోసియేషన్ ప్రతినిధులు, వార్డ్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్నిమాంబ ఆలయ ప్రతిష్టను దిగజార్చకండి!

**- కుట్రపూరితంగా దేవాలయంపై విమర్శలు తగదు**

**- ఆలయ అభివృద్ధిలో ఈవో సురేష్ బాబు పాత్ర అమోఘం...**

**- ప్రకటన విడుదల చేసిన ఆలయ ట్రస్ట్, గ్రామస్తులు**

**విశాఖపట్నం, జూలై 20, మేజర్‌న్యూస్:** జ్ఞానపురం శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానం ప్రతిష్ట దిగజారేలా ఆలయ ఈవో పై తప్పుడు ప్రచారం సరికాదని ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, గ్రామస్తులు ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. జ్ఞానాపురంలో కొలువై ఉన్న అమ్మవారి ఆలయం దినదిన అభివృద్ధి చెందిందని, విశాఖ జిల్లా నుంచే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తుల నీరాజనాలు అమ్మవారు అందుకుంటున్నారన్నారు. అటువంటి ఆలయం పై అవకతవకలు జరుగుతున్న అంటూ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇటువంటి తప్పుడు వార్తల వలన భక్తుల మనోభావాలు దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యనిర్వాహణాధికారి, పాలవక వర్గం సమన్వయంతో ఉత్సవాలు నిర్వహణలోనూ దేవాలయ అభివృద్ధి విషయంలోనూ భక్తులు సౌకర్యం కల్పించడంలో, దేవాలయంలో ఖర్చు అయ్యే బిల్లులు యొక్క టెండర్స్ లీజులు వగైరాలు వంటి అన్ని విషయాల్లోనూ పారదర్శకంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అచ్చియమ్మపేట , జ్ఞానాపురం గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి విషయంలో ముందుకు వెళ్లడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. అందరి సమన్వయంతోనే ఆలయ ఉత్సవాల్లో కానీ అభివృద్ధిలో కానీ ఈవో డివిఎస్ సురేష్ బాబా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. సురేష్ బాబా ఈ దేవాలయానికి వచ్చేసరికి సంవత్సరానికి కేవలం రూ. 81,46, 487 లు ఆదాయంగా ఉండేదని , మూడేళ్లలో వార్షిక ఆదాయం 2 కోట్ల 62 లక్షల 74 వేల 536 రూపాయలకు పెరిగిందని గుర్తు చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదాయం పెరగడంలో ఈవో సురేష్ బాబా తీసుకున్న నిర్ణయాలు కారణం అన్నారు. ఎర్నిమాంబ ఆలయం ఈవో సురేష్ బాబా పర్యవేక్షణలో ఆదాయాన్ని రెట్టింపు చేశారని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ ప్రకటనను ఆలయ చైర్మన్ లండ రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కే ఆది నారాయణ, వి నారాయణ, శ్యామ్ సుందర్ రెడ్డి, కే తేజా రత్నం, గౌరీ, దానయ్యమ్మ, అచ్చియమ్మ పేట గ్రామ అధ్యక్షుడు సూర్యారావు, గ్రామస్తులు కుమార్, సోమినాయుడు, జ్ఞానాపురం గ్రామస్తులు, ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమణ, రాజగోపాల్, తదితరులు విడుదల చేశారు.

## వెర్నీ దుర్గా నగర్ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా పి.ఐ బాలరాజు



**అరిలోవ, జూలై 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల వెర్నీ దుర్గా నగర్ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా పి.ఐ.బాలరాజు సంఘం అధ్యక్షులుగా సీనియర్ టీ డి పి నాయకులు. యువచైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఈయన కేవలం 11నెలలు మాత్రమే ఈపదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు పి.ఐ. బాలరాజు మాట్లాడుతూ త్వరలో కార్యవర్గాన్ని ఎన్నుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బత్తిన వెంకట సత్యన్నారాయణ 13వ వార్డు సీనియర్ టీ డి పి నాయకులు టీ బాలస్వామి వైస్సార్ సీపీ నాయకులు వి కె వాసు, మాజీ అధ్యక్షులు ఎల్ భుజంగరావు, ఓశెట్టి గురుమూర్తి,చింతలపూడి నాగేశ్వరరావు, ఇంటి అచ్యుత్ మాజీ గౌరవఅధ్యక్షులు వేగి ఆదినారాయణ సంఘ మాజీ కమిటీ సభ్యులు పి. మహేష్, సిహెచ్ కాసుబాబు, భాగ్యరాజ్ స్థానిక పెద్దలు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలు పంపిణీ



**అరిలోవ, జూలై 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు పరిధి లక్ష్మీ నగర గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వారి కరపత్రాలను పంచి, సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు, కార్యదర్శి యల్లమిల్లి సురేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, యూనిట్ ఇంచార్జి కరణం సంజీవరావు, సోనాపురం సుధాకర్, బూత్ ఇంచార్జి కిల్లం శెట్టి శ్రీనివాసరావు, కుర్రి లక్ష్మీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పూర్తి అనుమతులకు స్వస్తి....

**- గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో వింత ఆచారం...!**

**- అక్రమ నిర్మాణాలు నిర్మించుకోండి ఆదాయాన్నికి గండి అని ఎవరైనా ప్రశ్నిస్తే అప్పుడు నిర్మాణానికి అనుమతులు పొందండి...!**

**మధురవాడ, జూలై 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్ 2 పరిధిలో ఉన్న కొమ్మాది శ్రీనివాస్ నగర్ నందు కొనసాగుతున్న అనధికారిక నిర్మాణ షెడ్ 5వా ర్డు 37వ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ మద్దతుతో సంపూర్ణంగా నిర్మాణం జరిగిపోయింది. సదురు అక్రమ నిర్మాణంపై ఆరా తీయగా ఆ నిర్మాణానికి జీవీఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా నిర్మాణం జరిగిందని ఇప్పుడు మీరు చెప్పారు కనుక వాటికి అనుమతుల కోసం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం అంటూ నిర్మాణం ఇక నుంచి జరగకుండా తగు చర్యలు చేపడతామంటూ వింత పోకడను వినిపించిన టౌన్ ప్లానింగ్ కార్యదర్శి. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అసమర్థత వలన మాత్రమే నిర్మాణం పూర్తయ్యాకే అనుమతులు పొందుతున్నారు అంటూ ఆరోపణలను నిజనిర్ధారణ చేసే నిర్మాణమే ఈ శ్రీనివాస్ నగర్లో నిర్మిస్తున్న అక్రమ షెడ్ ఒక ఉదాహరణ మాత్రమే. అసలు నిర్మాణం పూర్తయ్యాక ఏ విధంగా అనుమతులు ఇస్తారో ఈ ఉన్నతాధికారులకే తెలియాలి. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ నన్నెవరూ చూడట్లేదుఅనుకోని అక్రమార్కులకు నచ్చే విధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టించి ఎవరైనా అడిగితే వాటికి అనుమతులు కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామంటున్న కార్యదర్శులపై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు చేపడితే గాని ప్లానింగ్ కార్యదర్శి లో మార్పు రాదంటూ స్థానికులు వాపోతున్నారు. అవినీతి ముసుగులో ఈ కార్యదర్శులు మునిగి తేలడమే ఈ షెడ్డు నిర్మాణం ఒక ఉదాహరణగా తేల్చువచ్చు అసలు నిర్మాణం కోసం జీవీఎంసీ ప్లాన్ అధికారులను సంప్రదించవలసిన వారు నిర్మాణం చేసిన తర్వాత ప్లానింగ్ కోసం ఏ విధంగా దరఖాస్తు చేసుకుంటారో ఉన్నతాధికారులు కూడా అర్థం కావడం లేదు .అటువంటి ప్లాన్ ఏ ప్రతిపాదికన ఉన్నతాధికారులు అప్రూవల్ చేస్తారో పైనున్న జోన్ టు అసిస్టెంట్ సిటీ ప్లానర్ తిరుమలేశునికే ఎరుక! శ్రీనివాస్ నగర్ నందు నిర్మించిన అనాధికార షెడ్ నిర్మాణానికి అనుమతులు లేకుండా పూర్తయిన తర్వాత ఏ విధంగా ప్లానింగ్ అప్రూవల్ చేపడుతున్నారో సంబంధిత అధికారులపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి అక్రమ షెడ్ నిర్మాణాలకు అండదండలుగా నిలిచిన కార్యదర్శి దగ్గరనుంచి టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులపై శాఖపరమైన చర్యలకు ఏ రోజైతే జీవీఎంసీ కమిషనర్ చర్యలు చేపడతారో ఆరోజు నుండి గ్రేటర్ విశాఖపట్నం నందు అనాధికార



నిర్మాణాలు జరగవని స్థానికులు ప్రజా సంఘాలు వాపోతున్నాయి . మధురవాడ పీఎం పాలెం ప్రాంతాల్లో ఇష్టానుసారం నిర్మిస్తున్న అక్రమ షెడ్ నిర్మాణాల జోన్ 2 ప్రణాళిక విభాగ అధికారులు మౌన వహిస్తున్నారు. జీఎంసీ కి లక్షల్లో కట్టవలసిన వి ఎల్ టి లను ఎగ్గొట్టి ఇష్టానుసారంగా వాణిజ్య సముదాయాలకు ఉన్నతాధికారులు. ప్రోత్సహిస్తున్నారని అనుమానం స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతుంది జీవీఎంసీ కమిషనర్ స్పందించి ఈ అక్రమ కట్టడాల పైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం జూలై 20, మేజర్ న్యూస్:** నగరంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన గాజువాక జోన్ 87 వార్డు పరిధిలోని వడ్లపూడి లో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథంతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 87 వార్డు వడ్లపూడి లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు 5.89 కోట్ల రూపాయలతో వి ఆర్ సి సి కాలువలు, దోబీ ఘాటు నిర్మించేందుకు గాజువాక శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధి తోపాటు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. గాజువాక ప్రజలకు మౌలిక వసతుల కలపనే లక్ష్యంగా ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక నియోజవర్గం పరిధిలో ప్రతి వార్డును ఆదర్శంగా తీసుకొని ప్రజలకు అందించే సంక్షేమం, మౌలిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అలాగే జీవీఎంసీ నిధులనే కాకుండా ఎమ్మెల్యే నిధులను కూడా వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు నియోజవర్గం పరిధిలో చేపట్టడం జరుగుతుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు మొల్లి ముత్యాల నాయుడు, రౌతు శ్రీనివాసరావు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజనీరు అప్పారావు, ఇతర నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, జూలై 20, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సభ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడును నర్సీపట్నంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈనెల 30వ తేదీన జరగనున్న తన కుమారుడు వివాహనికి హజరు కావాలని కోరుతూ స్పీకర్ అయ్యన్నకు కోళ్ల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 20, మేజర్ న్యూస్:** మండల లోని రాముడు వలస గ్రామంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినా యన) ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్క రించడం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీహెచ్ స్కూల్ పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



**విశాఖపట్నం, జులై 21, మేజర్ న్యూస్:** విశాఖ కె కాలనీలోని ఎం సి హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం మేఘాలయ హెూటల్ లో ఘనంగా జరిగింది. 25 ఏళ్ళు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని 1999 -2000 పదోవ తరగతి బ్యాచ్ విద్యార్థులు సుమారు 40 మందికి పైగా పూర్వ విద్యార్థులు దేశ విదేశాల నుండి కార్యక్రమానికి హాజరు కాగా కొంతమంది తమ కుటుంబ సభ్యులతో వచ్చారు. ప్రతి ఒక్కరూ స్కూల్ రోజుల జ్ఞాపకాలను పంచుకుంటూ, ఆనందంగా గడిపారు. ఈ ఆత్మీయ సమావేశానికి అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో, సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. గతాన్ని గుర్తు చేసుకునే ఈ సందర్భం జీవితాంతం గుర్తుండిపోయేలా ఉందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రగతిని చూసి గర్వంగా ఉందన్నారు. గతాన్ని గుర్తు చేసుకోవడం ఒక గౌరవం గురువులను సత్కరించడం ఒక బాధ్యత మిత్రులను కలుసుకోవడం ఒక వరం. ఈ రీయూనియన్‌లో ఆ మూడింటినీ ఒకే వేదికపై చూసిన అదృష్టం తమకు దక్కిందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. రీయూనియన్ స్నేహాన్ని మరింత బలపరిచిందని. ప్రతీ ఏటా ఈ మధురమైన కలయికను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక బృందానికి వారు అభినందనలు తెలిపారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





**విశాఖపట్నం, జులై 21, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జులై 14వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## అతివల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి రుణాలు

- **125 రకాల జీవనోపాదులకు 11% వడ్డీకే స్త్రీనిధి రుణాలు**
- **స్త్రీనిధి రుణాలుతో చిరు వ్యాపారాలకు ప్రోత్సాహం**
- **లక్ష్యసాధనకు ప్రత్యేక దృష్టి సారించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి**
- **డ్వాక్రా మహిళలు పారిశ్రామిక వేత్తలు కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయం**



**గరుగుబిల్లి, జూలై 20, మేజర్ న్యూస్:** జీవనోపాదుల కార్య క్రమం ద్వారా స్వయం సహా యక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర పేదరిక నిర్మూ లన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో స్త్రీనిధి ద్వారా 125 రకాల చిరు వ్యాపారాల నిమిత్తం స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11శాతం వడ్డీకే రుణాలను అందజేస్తున్నారు. ఈనేపథ్యంలో స్వయం సహా యక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా ఉన్నతాధికారుల సూచనలు సలహాలు మేరకు వెలుగు ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో స్త్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నారు. గ్రామా ల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీనిధి ద్వారా 11% వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నారు. స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వెలుగు అధికారులు ప్రోత్స హిస్తున్నారు. మహిళా సంఘా ల సభ్యులు స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలకు సంబం ధించి తిరిగి బ్యాంకుకు చెల్లించే సమయంలో ఆన్ లైన్ లో పే టి ఎం ద్వారా (ఆర్థిక సేవల సంస్థ)చెల్లింపులు చేసే విధానమును తీసుకురావడం జరిగింది. ఈనేపథ్యంలో స్త్రీ నిధి ద్వారా రుణాలు తీసు కున్న సంఘ సభ్యులు ఆన్ లైన్ లో చెల్లింపుల విధానంలో భాగముగా గ్రామ పంచాయతీ పరిధిలోని వివోఏలకు పేటీఎం యంత్రాలను అందజేశారు. పేటీఎం యంత్రం ద్వారా ఆన్ లైన్ లో రుణ వాయిదాలను చెల్లింపులు చేసేలా వెసులు బాటు కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు, అదే విధంగా పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి సూచనలు, సలహాలు, మేరకు వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న స్త్రీనిధి రుణాల తో పాటు, ఇతర రుణాలను గ్రామ పంచాయతీలు వారిగా పెద్ద ఎత్తున అందజేయడం జరుగుతోందని మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడిం చారు. స్త్రీనిధి రుణాలతో మహిళా సంఘాల సభ్యులు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. వెలుగు ద్వారా డ్వా క్రా మహిళలకు అందజేస్తున్న పలు పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ను అధిగమించేలా వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, మరియదాసుతో పాటు వెలుగు సిబ్బంది కొప్పర రమేష్ ,ఉడమల శాంతికుమారి (శాంతి)లు తగు చర్యలు చేపడు తున్నారని తెలి పారు. ఈలక్ష్యాలను అధిగమించేందుకు గ్రామ పంచాయ తీల పరిధిలో వెలుగు ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గొట్టాపు సుజాత, బంటు రాజేశ్వరి, పెనుగంటి తులసి, మండల కళ్యాణి, చదురు వరలక్ష్మి, బోను విజయ లక్ష్మి, బేత సరస్వతి, బడే సుధా రాణి, గంట యశోద, నెల్లి లీలా కుమారి, వెలగాడ శ్రీదేవి, చింతా ఉషారాణి, డొల్లు మానస, అల్లు యశోద, బలగ మంగమ్మ ,గుల్ల రాజేశ్వరి తదితర గ్రామాల వివోఏలు స్త్రీనిధి రుణాలు కావలసిన మహిళా సంఘాల సభ్యుల వివరాలను వెలు గు సిబ్బంది దృష్టికి తీసుకు వచ్చి త్వరిత గతిన రుణాలు మంజూర య్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నారని ఎపిఎం అప్పల నాయుడు వెల్లడించారు. అదే విధం గా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి సకాలం లో చెల్లించేలా ఇటు వెలుగు సిబ్బంది అటు గ్రామ పంచాయతీ వివోఏలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎపిఎం అప్పల నాయుడు తెలిపారు.



## రోడ్డు సౌకర్యం కల్పించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 20, మేజర్ న్యూస్:** కురుపాం మండలం తియ్యాల వలస,ఎగువపీరం గూడ,అడ్డాయిగూడ గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కురుపాం జనసేన పార్టీ సమన్వయకర్త కద్రక మల్లేష్ కు ఆదివారం ఆయా గ్రామాల గిరిజనులు ఆదివారం వినతిపత్రం సమర్పించారు. గుణద గ్రామంలో కురుపాం మండలం తియ్యాలవలస అడ్డాయిగూడ ఎగువ పీరంగూడ గ్రామాల ప్రజలు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి తమ గ్రామాలకు గత 40 యెళ్ళు నుండి రోడ్డు లేక రాక పోకలకు, రోగులకు, గర్భిణిలకు ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, కనుక మా సమస్యలు గుర్తించి మా గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారని అన్నారు. ఈ మేరకు మల్లేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి కి తెలియజేసి, గిరిజనులకి డోలిమోతల నుండి విముక్తి కలిగించాలని అన్నారు. అడవి తల్లి బాట కార్యక్రమాన్ని ముమ్మరంగా తీసుకు వెళ్తున్నటువంటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి మీ యొక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గిరిజనులు నాయకులు పాల్గొన్నారు.

## బుడితి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



**సీతానగరం, జూలై 20, మేజర్ న్యూస్:** . పార్వతీపురం నియోజవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాల మేరకు మండలంలో వెంకటాపురం గ్రామంలో టిడిపి పార్టీ నాయకులు. క్లస్టర్ ఇంచార్జ్ బుడితి శ్రీనివాస్ (శ్రీధర్) ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ పువ్వల ఉమామహేశ్వరరావు . బూత్ ఇంచార్జ్ గరిమెళ్ళ మాధవి . బుడితి మోహన్ రావు . గోపాలకృష్ణ తో పాటు గ్రామ పెద్దలు. స్థానిక టిడిపి నాయకులు తదితరులు బాగున్నారు

## మీకోసం వెబ్‌సైట్‌లోనూ అర్జీలు నమోదు

**పార్వతీపురం, జూలై 20, మేజర్ న్యూస్ :** మీకోసం వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లో సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ ఎస్ వివరాలు 1100 నంబరుకు ఫోన్ చేసి కూడా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.




## జిల్లాలో రైతులకు పూర్తి స్థాయిలో
# యూరియా అందించాలి




**పార్వతీపురం, జూలై 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో రైతులందరికీ సరిపడిన యూరియా అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం పార్వతీపురంలో సుందరయ్య భవన్లో విలేరులతో మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత చాలా తీవ్రంగా ఉందని రైతుల పొలాల్లో పనులు మానుకొని మండలాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితిలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు నాట్లు వేసిన వారం రోజుల్లోపు యూరియా అందించాలని సలహాలు ఇస్తారని జిల్లాలో గత 15 రోజులుగా నాట్లు జరుగుతున్నాయని విస్తారంగా వర్షాలు పడుతున్నాయని కానీ రైతులకు యూరియా మిగతా ఎరువులు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు కొనుగోలు చేయవలసి వస్తుందని అన్నారు సకాలంలో యూరియా వేయకపోతే పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు ,గతంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా సచివాలయాల వద్ద ఎరువులన్నీ అందించే వారిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు ఎరువులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణ స్పందించి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసి రైతులకు సరిపడా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ అధికారులు జిల్లాలో ఇంతవరకు రైతులు కు ఇచ్చిన ఎరువులు ఎంత అందులో యూరియా శాతం ఎంత జిల్లాలో రైతులందరికీ ఎంత యూరియా అవసరముంటుంది మిగిలిన ఎరువులు ఎంత అవసరం ఉంటాయి అనేది పత్రికా ముఖంగా ప్రకటించి ఎక్కడ యూరియాతో పోటు ఇతర ఎరువులు కొరత లేకుండా చూడాలని రైతులకు దిగుబడులు తగ్గకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులని కదిలించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వై నాయుడు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్‌చంద్రను కలిసిన కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్



**పార్వతీపురం, జూలై 20, మేజర్ న్యూస్ :** వేతనాలు పెంచాలని,ఆశ వర్కర్లుగా గుర్తించాలని, యూనిఫామ్ దుస్తులు అందించాలని కోరుతూ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వినతిపత్రం సమర్పించారు. ఆదివారం ఉదయం టిడిపి పార్టీ కార్యక్రమంలో ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలనువిన్నవించారు. ఆశ వర్కర్ల మాదిరిగా తాము కూడా అనేక ప్రభుత్వ సేవల్లో పాల్గొంటున్నామని, అయినా చాలీచాలని వేతనాలు మాత్రమే ఇస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



**గరుగుబిల్లి, జూలై 20, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈసంద ర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వా హకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయములో జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిం దన్నారు.ప్రస్తుతంనిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొ న్నారని గ్రంథాలయ%శీ% నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేత

**సీతానగరం, జూలై 20 మేజర్ న్యూస్:** మండలం జోగింపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వాలీబాల్ కిట్ అందజేశారు. ఆదివారం ఉదయం పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో సమావేశమై వాలీబాల్ కిట్ అందజేశారు. వారితో పాటు కాసేపు వాలీబాల్, హ్యాండ్ బాలు, క్రికెట్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే విద్యార్థుల ఆట తీరును గమనించారు. పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. గురుకులంలో పరుపులు పాడై నిద్రకు ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పరుపులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. మీతో ఒకటిగా ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జోగింపేట గురుకుల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన



వసతులు కల్పనకు పాటుపడతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సహించడంతో పాటు వారికి కావలసిన క్రీడాసామాగ్రి అందిస్తానని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మినేని లక్షణ. కంకణపల్లి అరవింద్. గొట్టాపు అప్పారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## వైజ్ఞానిక దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు సాధ్యం



**బొబ్బిలి, జూలై 20: మేజర్ న్యూస్:** బొబ్బిలి లో జన విజ్ఞాన వేదిక బొబ్బిలి డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.సత్యంనాయుదు అధ్యక్షతన విద్యారంగం.. వైజ్ఞానిక దృక్పథం అనే అంశంపై ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో ప్రొఫెసర్ డాక్టర్ కె.పద్మావతి ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. ఈ సమాజంలో మంచి మార్పులకు విద్య ప్రాధాన్యత కలిగిన ఛోదకశక్తి అని,అటువంటి విద్యారంగంలో పనిచేస్తున్న మనం ఆనాడు, ఈనాడు విద్యా రంగంలో వస్తున్న సంస్కరణలను అధ్యయనం చేసి వాటి పై అవగాహన తో ముందుకు వెళ్ళాలని అన్నారు. ప్రస్తుత విద్యా రంగంలో సైన్స్ కి, సూడో సైన్స్ కి మధ్య తేడాను గమనించి ప్రచారంలో కి తీసుకెళ్ళాలన్నారు. ప్రస్తుతం శాస్త్రీయ దృక్పథం పెంపొందించగలిగే మార్గానికి కొన్ని ఆటంకాలు వస్తున్నాయని , దానికి కారణం విధానపరమైన నిర్ణయాలని అన్నారు. ఈనాడు ప్రభుత్వ విధానాలు కూడా విద్యార్థుల సృజనాత్మకత కు దోహదపడే విధంగా లేవు అని అన్నారు. అటువంటి విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం పెంచే దానికి మనమంతా కలిసి కృషిచేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం.వి.ఎన్. వెంకటరావు జన విజ్ఞాన వేదిక లక్ష్యాలను సమాజంలో విస్తృత ప్రచారంలో పెట్టాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ప్రభాస్ సెప్టెంబర్ లో విజయనగరంలో జరిగే రాష్ట్ర మహాసభ లోను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్ మాట్లాడుతూ శాస్త్రం తాలూకా గొప్పతనాన్ని గురజాడ దేశమును ప్రేమించుమన్నా అనే గేయం ను ఆచరణలో మనమంతా చేయాలని అన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో సైన్స్ శాస్త్రాలు ప్రమాదంలో పడబోతున్నాయని, దీనికి నూతన జాతీయ విద్యావిధానం కూడా ఒక అంశంగా ఉందని అన్నారు. మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని అమలు చేయడం వలన ప్రజలు శాంతివంతంగా బతికే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు కె.శివానందు యువత పాల్గొనాలని కోరారు .రాష్ట్ర మహాసభలు జయప్రదానికి నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక, శాస్త్రీయ దృక్పథం కోసం , పర్యావరణం కోసం విశేషమైన కృషిచేస్తున్న ప్రిన్స్ పాల్ పురుషో దిని, రవీంద్రని, .రమణమూర్తి ని, కృష్ణ దాసు ని సత్కరించారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు ఆనెం శ్రీనివాస్, శశిభూషణ్ ,బాల భాస్కర్,వి.రాంబాబు,శంబంగి శ్రీనివాస్, రామకృష్ణ నాయకులు ప్రసన్నకుమార్, మధుసూధనరావు, సుధాకర్, బత్తుల శ్రీనివాస్,మహేష్,పెన్షనర్లు సంఘం నాయకులు కె.సత్యన్నారాయణ, చంద్రినాయుడు, శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ సమస్యలు పరిష్కారం ఎప్పుడు!

### ప్రహరి గోడ ఏర్పాటు చేయాలి.. బాతురూమ్స్ మరమ్మతులు కల్పించాలి




**పార్వతీపురం, జూలై 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం లో గల ఎస్టి బాలుర కళాశాల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే రాజు విద్యార్థులను ఉద్దేశించి పార్వతీపురం పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ లో పూర్తిగా హాస్టల్ లో బాత్రూమ్స్ బాగో లేక హాస్టల్ బైటికి వెళ్లాల్సి వస్తుందని అన్నారు, చుట్టుపక్కల ప్రహరీ లేకపోవడం వలన విష సర్పలు కూడా వస్తున్నాయని, విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, మొన్న కలెక్టరేట్ ధర్నా లో జిల్లా లో ఉన్న సమస్యలపై ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం చేస్తామని, జాయింట్ కలెక్టర్ గారు చెప్పడం జరిగింది. కానీ సంబంధిత అధికారులు హాస్టల్స్ కి వెళ్లి పర్యవేక్షణ చేయడం లేదని, తక్షణమే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున భవిష్యత్తులో ఆందోళన చేస్తామని అన్నారు. అలాగే జిల్లా అధ్యక్షులు టి అఖిల్ విద్యార్థులను ఉద్దేశిస్తూ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి, కిటికీలకు మెస్సులు ఏర్పాటు చేయాలనీ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు కే రాజేష్, గణేష్ కృష్ణ శ్రీను రాహుల్, బొంజెయ్, పాల్గొనడం జరిగింది.

## ప్రజాసేవతో 'ప్రజల ఋణం' తీర్చుకుంటాను

### ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గరుగుబిల్లి, జూలై 20, మేజర్ న్యూస్:** ప్రజలే నా బలం బలగం అని.....అదే విధంగా ఎన్నడూలేని కురుపాం నియోజకవర్గం అభివృద్ధిని రానున్న రోజులలో చూస్తారని, నగరాలకు దీటుగా గ్రామాలను కూడా అభివృద్ధి చేస్తామని,కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా మండల పరిధిలోని గిజబ గ్రామంలో ఆది వారం ఇంటింటికీ వెళ్లి, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని వివరిస్తూ, గ్రామాలలో చేయవల సిన పనులను పరిశీలించారు.అనం తరం గ్రామాలలో ఉండే సమస్యల ను, ప్రజా సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా, లేదా అనే విషయమును తెలుసుకున్నా రు.ఈసందర్భంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతీ గ్రామంను అభివృద్ధి చేస్తామని,ఈ మేరకు గ్రామాల్లోని సమస్యలు తెలి యజేస్తే, సమస్య పరిస్కారమయ్యే విధంగా చూస్తానన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, మన ఆరోగ్యాలు బాగుంటాయని, ఇంట్లో వ్యర్థాలను బయటగాని,కాలువల లో వెయ్యకుండా, గ్రామ పరిధిలో, పంచాయతీ సిబ్బంది అమర్చిన చెత్తబుట్టలో వెయ్యాలని కోరారు. అప్పుడే సుందర గ్రామంగా చూడ వచ్చన్నారు. కేంద్రంలో బీజేపీ సహ కారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి ఆలోచనలతో,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల చొరవ తో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు.ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని, ప్రజాసేవతో ఆఋణం తీర్చు కుంటా మన్నారు.ఏడాదిపాలనలో ఎంత మేర అభివృద్ధి చేసామో ప్రజలంద రికీ తెలుసని,రానున్న కాలంలో కూటమిప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ, నవ్యాంధ్ర దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుంద న్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, మండ ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు,తెలుగు దేశం పార్టీ నాయకులు ఎం పురు షోత్తమునాయుడు,మరడాన తవిటినాయుడు,అంబటి తవిటి నాయుడు (రాంబాబు),ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), ముదిలిబాబు విజయవాంకుసం, కోట భరత్ కుమార్ (సుమన్), ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహా చలంనాయుడు,పల్ల పాపినాయు డు, మరడాన కృష్ణంనాయుడు, మండల రాంబాబు, ఎడ్ల శ్రీనివాస రావు, మరడాన నారాయణస్వామి, కురుపాం వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంబటి రామకృష్ణ, నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## గురుకులంలో ఆహారం సరిగా లేకపోవడం పట్ల ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆగ్రహం



**సీతానగరం జూలై 20 మేజర్ న్యూస్:** మండలం జోగింపేటలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వాహకులు పెడుతున్న ఆహారం సరిగా లేకపోవడం పట్ల ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గురుకులంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహారం రుచిగా లేకపోవడం నాణ్యత కొరవడం పట్ల, అన్నంలో పురుగులు ఉండటంతో నిర్వాహకులపై మండిపడ్డారు. ఇలాంటి ఆహారాన్ని మీ ఇంట్లో తింటారా అని నిలదీశారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గురుకులం ఆట స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ పిచ్చి మొక్కలు వెలిసి గోతులు మయంగా ఉండటంతో ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే జెసిబిని రప్పించి ఆగమేఘాలపై ఆట స్థలాన్ని బాగు చేయించారు. తమ కష్టాలపై ఎమ్మెల్యే స్పందించిన తీరు పట్ల అంబేద్కర్ గురుకుల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## వాకర్స్ సభ్యులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**గరుగుబిల్లి, జూలై 20, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావి వలస గ్రామంలో వాకర్స్ సభ్యులు పచ్చదనం ఫరిడ విళ్ళేలా ఆదివారం ఆదివారం మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు.ఈమేరకు గ్రామం లోని సంతోషినగర్ ప్రారంభంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారం వద్ద వాకర్స్ సభ్యులు గంట వెంకట నాయుడు, గుంట్రెడ్డి తవిటినాయు డు మాస్టారు, గుంట్రెడ్డి సురేష్ కుమార్, చొక్కాపు శ్రీనువాసరావు, మఠ్రాపు వేణుగోపాలరావు,గంట రామినాయుడు,వారణాసి నాగరాజు,గుంట్రెడ్డి సత్యనారాయణ మాస్టారు, నిమ్మ నందు,తదితరులు ముఖద్వారం ప్రారంభంలో సర్వాంగ సుందరంగా ఉండేందుకు పలు రకాలు మొక్కలు నాటారు.వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంతోషినగర్ లో రహదారికి ఇరు వైపులా పలు రకాల మొక్కలు నాటి సర్వాంగ సుందరం గా తీర్చిదిద్దనున్నామని ఈసంద ర్భంగా సభ్యులు గంట వెంకట నాయుడు ,చొక్కాపు శ్రీనువాసరావు, గుంట్రెడ్డి సురేష్ కుమార్ ,తదితరులు తెలిపారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ బాబు



**నెల్లిమర్ల, జులై 20, మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు) నియమితులయ్యారు. నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురం గ్రామానికి చెందిన ఆయనను కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. సురేష్ బాబు గతంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా, రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం రెండో దఫా ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబును మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు, ఎంపీపీ అంబల్ల సుధారాణి, జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండించిన వైసీపీ



**చీపురుపల్లి జూలై 20 మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎంపి మిథున్ రెడ్డి, అతని తండ్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పై కూటమి నేతలు టార్గెట్ చేసి మాట్లాడడం, మానసిక ఇబ్బందులకు గురి చేస్తూ లిక్కర్ స్కాం లో భారీ అవినీతికి పాల్పడ్డారంటూ అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల కూటమి నేతలు కుట్రలే కారణమని, ఎంపీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు తెలియజేశారు. మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి కి అత్యంత రాజకీయ సన్నిహితులుగా ఉంటున్న ఎంపి మిథున్ రెడ్డి, అతని తండ్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ల పై నిరాధారమైన ఆరోపణలు చేయడం తప్ప ఒకటైనా నిరూపించారా అని ప్రశ్నించారు. రాజంపేట ఎంపీ గా పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మంచి పరిపాలన అందిచారే తప్ప ఏనాడూ కుడా అవినీతికి పాల్పడే సంప్రదాయం కాదన్నారు. అక్రమంగా అరెస్ట్ చేస్తే కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. కేవలం వైఎస్సార్ పార్టీ కి పార్టీలో ఉండే నేతలకు ప్రజల్లో చెడ్డ పేరు తేవాలని చేయడం చాల హేయమైన చర్య అన్నారు. కూటమి నేతలు అసత్య ఆరోపణలకు, అక్రమ కేసులు బనాయించే వారికీ రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ది చెపుతారన్నారు.

# రావిపాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**అచ్చుతాపురం, జూలై 20, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం రావిపాలెం గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పాటు సుపరిపాలన అందించిందని, ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు అభివృద్ధి ఏంటో ఈ ఒక్క సంవత్సరం కాలంలోనే అర్థమైందని, గత ప్రభుత్వంలో విధ్వంసం జరిగిందని, ఈ ప్రభుత్వంలో వికాసం వైపు అడుగులు పడుతున్నాయని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందించడం జరిగిందని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఈ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, నెలరోజుల పాటు సుపరిపాలన కార్యక్రమంపై ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు గారు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసిరాం, క్లస్టర్ ఇంచార్జ్ రాజాన నానాజీ, గ్రామ శాఖ అధ్యక్షులు తమరాన అప్పలనాయుడు, బంటుపల్లి అప్పారావు, రంగళి మనోహర్, గొర్లి నూకరాజు,రావి కృష్ణ,గొర్లి రమణ, లోకనాథం నాగరాజు, నియోజవర్గ ఐటీడీపీ కన్వీనర్ పతివాడ చిన్నయ్య నాయుడు,తదితరులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కుటుంబ సభ్యులు భారీ స్థాయిలో పాల్గొన్నారు...

## గ్రంథాలయంలో ‘చదవడం మాకిష్టం’



**నర్సీపట్నం, జూలై 20, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.దమయంతి ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకర్ కేరియర్ గైడెన్స్ కోసం, మన జీవితంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలంటే ఇప్పటి నుండే కష్టపడి ఇష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని విద్యార్థులకు వివరించారు. రిసోర్స్ పర్సన్ బిఎస్.ప్రసాద్ అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా చెస్ ప్రాముఖ్యతను వివరించారు. తన కుమార్తె ఉమెన్ గ్రాండ్ మాస్టర్ బి.ప్రత్యూష ఏ విధంగా చెస్ గ్రాండ్ మాస్టర్ హోదా సాధించారో, దాని కోసం ఎంత మేరకు కృషి చేశారో వివరించారు. ప్రతి ఒక్కరు కష్టపడి విజయం సాధించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నుండి పైడం నాయుడుకి చెక్కును అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి



**సబ్బవరం, జూలై 20, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం, మల్లు నాయుడుపాలెం గ్రామం లో రావి పల్లి నాయుడు కుమారుడు పైడం నాయుడు అనారోగ్యంతో బాధపడడం జరిగింది, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ గండి దేవుడు ఈ విషయం తెలుసుకొని, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్, పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు మొగలి పురం గ్రామంలో లబ్ధిదారుడు రావి పల్లి పైడం నాయుడు కు 2,01,607రూ/- చెక్కు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గండి దేవుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు బలిరెడ్డి అప్పారావు, ఇరువాడ పంచాయతీ ఉప సర్పంచ్ బలిరెడ్డి సూర్యప్రసాద్, మాజీ సర్పంచ్ అప్పారావు, ఇరువాడ టిడిపి పార్టీ అధ్యక్షులు బలిరెడ్డి రాము, మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

## లాలంకోడూరు గ్రామస్తులతో సమావేశమైన నియోజకవర్గ ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, జూలై 20, మేజర్‌న్యూస్:** నకాపల్లి జిల్లా... యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం లాలంకోడూరు గ్రామస్తులుతో ఆదివారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ లాలం భాస్కరరావు అంటే ఆయనకు చాలా గౌరవం, అభిమానం అంటూ వారి కుటుంబంతోనూ,భాస్కరతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ మన గ్రామాన్ని కాపాడుకుందామని, గ్రామానికి కావల్సిన రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీలను మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు.గ్రామాన్ని తరలించడం అనే అంశానికి గ్రామస్తులంతా ఒక కమిటీని ఏర్పరుచుకుని తాము నిర్ణయించుకున్న అంశాలను ఎమ్మెల్యే కి తెలియజేయమన్నారు.కానీ సొంత గ్రామాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నం చేద్దామన్నారు. ప్రపంచీకరణ చెందుతున్న సమయంలో మనం కూడా ప్రపంచంలో మనల్ని మనం గెలిపించుకుని,ఉత్తమ స్థానానికి చేరుకునేలా మన ఆలోచన జ్ఞానం ఉండాలన్నారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నప్పుడే స్వర్గీయ లాలం భాస్కర్ రావు పై నుండి ఆనందపడతారన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ లాలం భవానీ భాస్కర్, జనసేన, టిడిపి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నారీ శక్తిపై అవగాహన



**మెలియాపుట్టి, జూలై 20, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం దబ్బగూడ గిరిజన గ్రామంలో ఆదివారం మహిళల భద్రత పై నారీశక్తి అవగాహన కార్యక్రమం ఎస్సై రమేష్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,సైబర్ మోసాలు పై,అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళ మహిళ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని ఉంచాలని, మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే ఈ యాప్ ఉపయోగించాలన్నారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

## నేడు దేవరాపల్లిలో ఎమ్మెల్యే బండారు పర్యటన

**– టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ**



**దేవరాపల్లి, జూలై 20, మేజర్‌న్యూస్:** మండలంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం పర్యటించనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు, మధ్యాహ్నం మూడు గంటలకు కె. ఎం పాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పెద్దాడ వెంకటరమణ కోరారు.

## నూతనంగా నియమితులైన వైసిపి నాయకులకు ఘనసత్కారం



**దేవరాపల్లి, జులై 20, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీలో నూతనంగా నియమితులైన జిల్లా మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు వేచలపు వాణి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గొర్రుపోటు రమాదేవిలను దేవరాపల్లి వైఎస్సార్సీపీ నాయుకులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మండల కేంద్రం దేవరాపల్లిలో ఆదివారం వీరిని స్థానిక వైఎస్సార్సీపీ సత్కరించి అభినందించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరదపురెడ్డి లలితానాయుడు, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు కెవి.రమణ, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరక్టర్ డా. వరదపురెడ్డి సింహాచలం నాయుడు తదితర నాయుకులు ఇద్దరు మహిళా నాయుకులను సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాణి, రమాదేవి మాట్లాడుతూ వైఎస్సార్సీపీలో మహిళలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని, తమకు ఈ అవకాశం కల్పించిన మాజీ సిఎం వైఎస్. జగన్మోహ్నెడ్డికి, మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరదపురెడ్డి చంద్రరావు, నమ్మి నాగరాజు, కొరుప్రోలు శ్రీను, వదరపురెడ్డి అప్పలనాయుడు, గంగవంశం సంతోష్, పాశిల వెంకటరావు, బొడ్డు రజనీ, అల్లు జగదీశ్వరీ, గాలి అనురాధ తదితర్లు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద సిద్ధ వైద్య శిభిరం సద్వినియోగం చేసుకోవాలి



**కోటబొమ్మాళి, జూలై 20, మేజర్‌న్యూస్:** ఉచిత ఆయుర్వేద సిద్ధ వైద్య శిభిరం సద్వినియోగం చేసుకోవాలని జ్కె శ్రీరామ్ సిద్ధ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు సీహెచ్. జగదీశ్వరావు, బి.హెచ్. శ్రీనివాస్, ఎం. దయామనిలు అన్నారు. వారు ఆదివారం స్థానిక బోయిన గోవిందరాజులు కళ్యాణ మండపడంలో ఉచిత ఆయుర్వేద సిద్ధ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతీ నెల 14 గ్రామాల్లో ఉచితంగా వైద్య సేవలు అందించటం జరగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, చిగురువలస శ్రీనివాస్ తదిరతులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మిథున్ రెడ్డి అరెస్ట్




**పాతపట్నం, జూలై 20, మేజర్‌న్యూస్:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు, వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి గారిని సిట్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ "రెడ్ బుక్ రాజ్యాంగాన్ని" అమలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులను ఎవరూ హర్షించరని స్పష్టం చేశారు. "రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు అన్నది తండ్రీకొడుకులు గుర్తు పెట్టుకోవాలి" అని హెచ్చరించారు. ఈ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే జరుగుతున్నాయని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై జరుగుతున్న ఈ దాడులను పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని, న్యాయపరంగా ఎదుర్కొంటుందని పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ చేసిన వారికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని, ఇప్పుడు అదే తరహాలో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇదంతా నారా లోకేష్ డైరెక్షన్‌లోనే జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేయడం, కొట్టడం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయాలలో ప్రత్యర్థులను శత్రువులుగా చూడటం మంచిది కాదని, ప్రజాస్వామ్యంలో రాజకీయాలు మారుతుంటాయని, ఆ ఇంగితజ్ఞానం కూడా లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. "అధికారం ఇచ్చింది ప్రజలకు సేవ చేయాలని, ప్రతిదాడులు చేయడానికి కాదు. రాష్ట్రంలో ప్రజలు అన్నీ చూస్తున్నారు, వైఎస్ జగన్ పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడు మిథున్ రెడ్డిపై అతి పెద్ద నేరం మోపి తప్పు చేశారు. పోలీసు వ్యవస్థను వాడుకొని అక్రమ అరెస్టు చేస్తున్న మీకు ప్రజల నుండి తిరుగుబాటు తప్పదు. తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పైనే చంద్రబాబు కుట్రలు చేసి, ఆయన పదవిని, పార్టీని లాక్కున్నారని గుర్తు చేశారు. ఇలా ఆయన రాజకీయ జీవితం అంతా కుట్రలు, కుతంత్రాలతోనే నడుస్తోందని విమర్శించారు. నేడు ఏపీలో చంద్రబాబు పాలనలోని అసమర్థతను ఎత్తి చూపుతున్న వైఎస్సార్‌సీపీని చూసి తట్టుకోలేకపోతున్నారని, తనకు సహజమైన కుట్రపూరిత ఆలోచనలతోనే అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తప్పుడు కేసులు పెట్టేందుకు ఒక ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు.

## ప్రజాసేవతో "ప్రజల ఋణం" తీర్చుకుంటాను

### - శాసనసభ్యులు గొండు. శంకర్



**గార, జూలై 20, మేజర్‌న్యూస్:** ఎన్నడూలేని శ్రీకాకుళం అభివృద్ధిని రానున్న రోజులలో చూస్తారని, నగరాలకు దీటుగా గ్రామాలను కూడా అభివృద్ధి చేస్తామని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా గార మండలం, కొర్ని, కొర్లాం, కొమరువానిపేట గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గ్రామాలలో చేయవలసిన పనులను పరిశీలించారు. అనంతరం గ్రామాలలో ఉండే సమస్యలను, ప్రజా సమస్యలను అడిగి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయో, లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ఎటువంటి సమస్యనైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా నాకు తెలియజేస్తే, సమస్య పరిస్కారమయ్యేవిధంగా చూస్తానన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, మన ఆరోగ్యాలు బాగుంటాయని, ఇంట్లో వ్యర్థాలను బయటగాని, కాలువాలలోగాని వెయ్యకుండా, గ్రామ పరిధిలో, పంచాయతీ సిబ్బంది అమర్చిన చెత్తబుట్టలో వెయ్యాలని, అప్పుడే సుందరగ్రామంగా చూడవచ్చున్నారు. కేంద్రంలో బీజేపీ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనలతో, ఉపముఖ్యమంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్, మంత్రి నారా. లోకేష్ ల చొరవతో కూటమిప్రభుత్వం అభివృద్ధిపదంలో నడుస్తుందని, ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని, ప్రజాసేవతో ఆ ఋణం తీర్చుకుంటామన్నారు. ఏడాదిపాలనలో ఎంత అభివృద్ధి చేసామో ప్రజలందరికీ తెలుసని, రానున్న కాలంలో కూటమిప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ, సవ్యఆంధ్రదిశగా ముందుకువెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గార మండల అధ్యక్ష బృందం, మండల టీడీపీ నాయకులు, గ్రామ, పంచాయతీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కూటమి నాయకులు



**నందిగాం, జూలై 20, మేజర్‌న్యూస్**: నందిగామ మండలం పాలూరు ఎర్రం నాయుడు కూ డలి నుండి కొండపేట కూడలి వరకు రోడ్డుకు ఇరువైపులా( అవెన్యూ ప్లాంటేషన్ )మొక్కల నాటే కార్యక్రమం ప్రారంభించిన కూటమి నాయకులు. ఈ మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బి జానకి రామ్, చిరంజీవి , అట్టడ కామేష్ గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిథున్ రెడ్డి అరెస్టు అన్యాయం

### -వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు



**ఆమదాలవలస, జూలై 20, మేజర్‌న్యూస్:** రాజకీయ కక్ష సాధింపుతోనే వైఎస్సార్సీపీ ఎంపి మిథున్ రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేశారని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. సిట్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు , లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఎటువంటి ఆధారాలు లేకుండా లిక్కర్ స్కాం లో మిథున్ రెడ్డి ప్రమేయం ఉందని తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ తరహా అరెస్టులు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని తెలిపారు. వైసిపి నాయకులపై జరుగుతున్న దాడులను పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,న్యాయపరంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసేటప్పుడు ఆధారాలతో సహా రుజువు చేయాలని ఎటువంటి ఆధారాలు లేకుండా కక్ష సాధింపు చర్యలతో అక్రమ అరెస్టు లు చేసి కూటమి ప్రభుత్వం పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. ప్రజలు నమ్మి అధికారం ఇచ్చింది రాష్ట్రానికి మంచి చేయాలని , ప్రతిదాడులు చేయడానికి కాదని హితవు పలికారు. రాష్ట్రంలో ప్రజలు కూటమి అరాచకాలను గమనిస్తున్నారని ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు . చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు ,కుతంత్రాలు తోనే సాగిందని విమర్శించారు. కుట్రలు పన్నడం లో దిట్ట అయిన చంద్రబాబు సంక్షేమ పథకాల అమలు లో మాత్రం అసమర్థుడు అని ఆరోపించారు. ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా సుపరిపాలన లో తొలి అడుగు అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇది సుపరిపాలన లో తొలి అడుగు కాదని కూటమి పాలనకు చివరి అడుగు అవుతుందని తెలిపారు. కుట్రపూరిత ఆలోచనలతో ,రాజకీయ కక్ష సాధింపులతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న కూటమి నాయకులకు రోజులు దగ్గర పడతాయని తెలిపారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానేసి పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# ఈ 23న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**మునగపాక, జూలై 20, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీన ఎంపీపీ మల్ల జయలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 కు జరిగి ఈ సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు.

# స్టెయిన్ లెస్ స్టీల్ బ్యాంకులు ఏర్పాటు ద్వారా ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చు

## - ఎండిఓ వెంకన్న బాబు



**రావికమతం, జూలై 20, మేజర్‌న్యూస్:** ఒకరోజు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తే ప్లాస్టిక్ వస్తువులు వినియోగం తగ్గదని ఎండిఓ కే.వెంకన్న బాబు అభిప్రాయపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి డ్వాక్రా గ్రూపు మహిళల వల్ల సాధ్యపడుతుందని వివరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విందులు వినోదాలు, పుట్టినరోజు, పెళ్లిరోజు, వివాహాది కార్యక్రమాలలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కప్పులు విరివిగా వాడుతున్నా విషయం తెలిసిందేనన్నారు. కనీసం వీటి వినియోగం తగ్గించినా కొంతవరకు ప్లాస్టిక్ ను నియంత్రించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. డ్వాక్రా గ్రూపులు సహకారం ఉంటే విందు కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వస్తువులు వాడకం గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు. గ్రామం ఒక యూనిట్ గా తీసుకొని డ్వాక్రా గ్రూప్ సభ్యులు స్టెయిన్లెస్ స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసే విధంగా చైతన్యవంతులను చేయాలని కోరారు. ఈ బ్యాంకులో భోజనానికి ఉపయోగించే స్టీల్ ప్లేట్లు, మంచినీరు త్రాగడానికి గ్లాసులు సిద్ధం చేయాలని సూచించారు. వీటిని నామమాత్రపు అద్దెతో విందు కార్యక్రమాల నిర్వాహకులు ఉపయోగించేందుకు చర్యలు తీసుకోవాలని వెలుగు సిబ్బందిని కోరారు. స్టీల్ కంచాలు, గ్లాస్ లు సమకూర్చేందుకు అవసరమైతే డ్వాక్రా గ్రూపులకు రుణాలు కూడా మంజూరు చేయించేందుకు కృషి చేయాలన్నారు. మొదటి విడతగా రావికమతం మేడివాడ కొత్తకోట గ్రామ ఐక్య సఘాల ఆధ్వర్యంలో. స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని వీటి పనితీరు ఆధారంగా మిగిలిన గ్రామాలకు విస్తరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో గాయపడ్డ రెండవ తేదీ మృతి

**రావికమతం, జూలై 20, మేజర్‌న్యూస్:** మండలంలో గర్నికం గ్రామంలో ఈనెల 15 అర్ధరాత్రి చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో గాయపడ్డ రెండవ పాడి గేది ఆదివారం మరణించింది. గ్రామానికి చెందిన కోర్ని భూష బాబు కి చెందిన రెండు వ్యవసాయ పాకలు ఈ ప్రమాదంలో దగ్ధం కాగా వీటిలో ఉన్న రెండు పాడి గేది లలో ఒకటి మృతి చెందింది. రెండవ గేది తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడి చివరకు ఆదివారం తుది శ్వాస విడిచింది. దీంతో రైతు కుటుంబం తీవ్ర విషాదములో మునిగిపోయారు. పాడి గేదెలు జీవనాధారం అయిన ఈ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఉక్కు ఎస్సీ,ఎస్టీ కార్యాలయానికి డా.బి.ఆర్. అంబేద్కర్ , బుద్ధుని సాహిత్యం అంద జేత.



**ఉక్కు నగరం, జూలై 20, మేజర్‌న్యూస్:** వి.ఎస్.పి.ఎస్సీ ,ఎస్టీ కార్యాలయానికి సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ ఆర్.టి.అర్ అంబేద్కర్ డా.బి.ఆర్ అంబేద్కర్ , బుద్ధుని సాహిత్యాన్ని అందజేశారు . ఆదివారం సంఘం కార్యాలయం లో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో ఈ సాహిత్యాన్ని అందజేశారు . ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి భయ్యే మల్లయ్య మాట్లాడుతూ సంఘ కార్యాలయానికి అంబేద్కర్ , బుద్దుని సాహిత్యం ను అందజేయడం శుభ పరిణామం అని అన్నారు . ఏప్రిల్, మే. జూన్ నెలలో ఉద్యోగ విరమణ చేసిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ఆర్.బి ఎస్ చెక్కులను అందజేశారు . ఈ కార్యక్రమం లో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సత్యనారాయణ , కోశాధికారి కె. వి.రత్నం, జాయింట్ సెక్రటరీ వేణు గోపాలరావు,ఉక్కు రిటైర్డ్ జి.ఎం .ఎన్.కుమార స్వామి , జి. ఆనంద్ , కె.బాలశౌరి , మురళీ కృష్ణ ,పుష్ప రాజు , రాము ,కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంఎస్ జనరల్ మేనేజర్ కుమార్ స్వామి, డబ్ల్యూ ఆర్ ఎం మురళీకృష్ణ ఇరువురు కలిసి వారికి ఇచ్చిన రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ లో వచ్చిన రూపాయలు 12,000/- చొప్పున అసోసియేషన్ ఆఫీసు అసిస్టెంట్ షెడ్డు నిర్మాణం కోసం దానం చేశారు.

# ఒంపోలులో కూటమి ప్రభుత్వం సుపరిపాలన



మునగపాక జులై 21 మేజర్ న్యూస్ మండలంఒంపోలు,నాగవరం. మల్లవరం. అప్పికొండ వాణి పాలెం గ్రామాల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగామండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ అధ్యక్షతన రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు సంత్సరం లో కూటమి ప్రభుత్వం చేసిని అభివృద్ధి అదే విధంగా వైయస్సార్సీపి చేసిన ఆగత్యలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జ్ ఉలింగల గోవింద మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోటశ్రీ రామమూర్తి, పాలిపిని అప్పారావు, ఇందల ప్రసాద్,మండల రైతు అధ్యక్షుడు మల్ల శేషు,మల్లవర గ్రామం శాఖ అధ్యక్షులు ఇందల రమణ సెక్రటరీ బండ్ల పైడ్రాజు బూత్ ఇంచార్జ అమరపిల్లి శ్రీనివాసవెల్లి ఇందల గణేష్ మరియు గ్రామ పెద్దలు తమ్ముడు నాయుడు అప్పికొండ శంకర్రావు దమ్ము ఎల్లయ్య అప్పికొండ రాజు ఇందల గోవిందరావు ఇంద్ర బాబురావు నాగవరం. పాలి పిన్ని అప్పారావు మరిసా శీను పాలి పిన్ని అప్పలరాజు రాయి సంతు సామోజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**మెలియాపుట్టి, జూలై 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వానికి గిరిజనులు రుణ పడి ఉంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నింటి గౌరమ్మ తెలిపారు. ఆదివారం వెంకటాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు లు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆమె మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం గిరిజనులకు ఎటువంటి పదవులు ఇవ్వలేదు కదా గిరిజనులకు వచ్చే నిధులు సైతం ఇతర కార్పొరేషన్లకు మళ్ళించారన్నారు. గిరిజనులపై నమ్మకముతో వివిధ కార్పొరేషన్ పదవులకు గిరిజలను నియమించడం ఎప్పటికీ మరువలేమని తెలిపారు. నాపై నమ్మకంతో చైర్మన్ పదవి అప్పగించినందుకు బాధ్యతగా పనిచేస్తానని చెప్పారు. తనను పాతపట్నం ఏఎంసీ చైర్మన్గా నియమించిన జిల్లా మంత్రి కింజరాపు అచ్చం నాయుడు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఉప సర్పంచ్ గడూరు .కాంతమ్మ . ఆశ్రమ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిన్నింటి.పార్వతి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

## - 150 మంది నిరుపేదలకు 25 కేజీలు బియ్యం బస్తాలు పంపిణీ



**సబ్బవరం, జూలై 20, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని తవ్వవానిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, యువ నాయకుడు బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సర్పంచ్ బోకం స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ అధినేత, పారిశ్రామికవేత్త చొక్కాకుల వెంకటరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు బోకం శ్రీనివాస్ తన సంపాదనలో ఎంతో కొంత భాగం గ్రామాభివృద్ధికి వినియోగించాలని తలపెట్టి గ్రామంలో ఆలయాలు నిర్మాణానికి,సిసి రోడ్లు నిర్మాణానికి, పలు సేవా కార్యక్రమాలకి వినియోగించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చొక్కాకుల వెంకటరావు,శ్రీనివాస్ తల్లిదండ్రులు అప్పలనాయుడు నారాయణమ్మ దంపతులు పుట్టినరోజు కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.శ్రీనివాస్ సోదరులు గ్రామ సర్పంచ్ బోకం స్వామి నాయుడు మాట్లాడుతూ తమ గ్రామ దేవత పరదేశి మాంబ అమ్మ వారి ఆశీస్సులతో శ్రీనివాస్ పుట్టినరోజు ను పురస్కరించుకొని సబ్బవరం మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అలాగే శ్రీనివాస్ సొంత నిధులతో గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే గ్రామంలో 150 కుటుంబాలకు 25 కేజీల బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కర్రి కనకరాజు,ఉప సర్పంచ్ వనం దేముడు బాబు,రొంగలి దేముడు, శ్రీరం అప్పలరాజు, అక్కిరెడ్డి దుర్గి నాయుడు,గొర్లి నూకరాజు, పైల వెంకట రమణ, పంచాడ శ్రీనివాసరావు, ఆకుల గణేష్, జెట్టి ప్రసాద్, హేమంత్, పల్లి మంగ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధృతం అవుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



**పలాస, జూలై 20, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె రోజు రోజుకు ఉదృతం అవుతుంది.ఈ నెల 16 బుధవారం నుండి తలపెట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి ఐదవ రోజుకు చేరింది.ఈ సందర్భంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు.అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి హెచ్ మురుగన్,కె వెంకట్,యం రవి,యస్ శంకర్ తదితరులు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా శానిటేషన్ కార్మికులు చేస్తున్న ఆందోళనలకు ప్రభుత్వం స్పందించడం లేదని అందుకే సమ్మె పోరాటం ఉదృతం చేయాలని నిర్ణయించామని తెలిపారు.రేపు ర్యాలీ తోపాటు మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు.ఇప్పటికైనా గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కారం కొరకు సంఘం నాయకులు తో ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.సుప్రీం కోర్ట్ తీర్పు ను ప్రభుత్వం గౌరవించాలని అన్నారు.సమాన పనికి సమాన వేతనం, గ్యాడ్యూటీ,రిటైర్మెంట్ బెనిఫిట్,చనిపోయిన, రిటైరైనా వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఎక్స్ గ్రేషియో చెల్లించాలని,సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులకు వర్తింప చేయాలనే డిమాండ్ తో ఈ సమ్మె జరుగుతుందని,పరిష్కారం అయ్యే దాకా కొన సాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యస్ రమేష్,యస్ భాస్కరరావు,కూర్మారావు,బాలకృష్ణ,ప్రకాష్ ముఖి,గులాబీ,పార్వతి,నాని,శకుంతల తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# కోళ్ల వ్యానును ఢీకొన్న లారీ

## - డ్రైవర్ మృతి ఇద్దరికి గాయాలు

## - మృతి చెందిన 6 వందలు కోళ్ళు.



**పలాస, జూలై 20, మేజర్‌న్యూస్:** పలాస మండలం కోసంగిపురం జంక్షన్ వద్ద ఆదివారం ఉదయం ఆగి ఉన్న కోళ్ల వ్యాన్ ను కటక్ నుంచి విశాఖ వైపు ఇరన్ లోడు తో వెళుతున్న లారీ బలంగా ఢీ కొనడంతో లారీ క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ సుశాంత్ నాయక్ మృతి చెందగా,మరో ముగ్గురుకు తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు కథనం ప్రకారం కోసంగిపురం జంక్షన్ వద్ద కోళ్ల వ్యాన్ ఆగి ఉండగా కటక్ నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ వెనుక నుంచి బలంగా ఢీ కోనడంతో వ్యాన్ బోల్తా పడి పంట పొలాలలోనికి దూసుకుపోయింది.ఈ సంఘటనలో లారీ క్లీనర్ దీపక్ నాయక్, అసవన్న లోకేష్, అసవన్న ధయాకర్లు తీవ్రంగా గాయపడ్డారు.అంతే కాకుండా కోళ్ల వ్యాన్ బోల్తాపడి పంటకాలువలోనికి దూసుకు పోవడంతో కోళ్ల వ్యాన్లో ఉన్న సుమారు 600 కోళ్లు మత్యువాత పడ్డాయి. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు,లోకల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు.క్షతగాత్రులకు చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ఈ ఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిరోజు ఉచిత యోగా శిక్షణ...



**నరసన్నపేట, జూలై 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్దపేట వీధిలో ఉన్న యోగా భవన్ లో ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉచిత యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని యోగా సాధన ను ప్రతి రోజు ఉదయం మహిళలు పురుషులు పిల్లలు 25 నుండి 30 మంది వరకు సాధన చేస్తున్నారు అని ఈ క్లాస్ లో ఆసనాలు ప్రాణాయామం సూర్య నమస్కారాలు మరియు ద్యానం తెలియ చేస్తున్నాము అని యోగా గురువులు సదాశివుని రవి, వండాన సుప్రజ లు తెలిపారు ఈ తరగతి లో భాగంగా ఈ ఆదివారం రాజారాం పురం బీచ్ లో యోగ సాధకులు తో యోగా చేయించడం జరిగింది అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ యోగా తరగతి కి హాజరై యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు మరిన్ని వివరాలకి సెల్ 8142121246 కాల్ చెయ్యెచ్చు అని తెలిపారు.

# జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షులుగా

# ప్రగడ వేణుగోపాలరావు..




**నరసన్నపేట, జూలై 20, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా వీఆర్వోలు సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వీఆర్వోలు సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఆర్వోలు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు నేతృత్వంలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల జిల్లా అధ్యక్షులుగా ప్రగడ వేణుగోపాల్ ( వేణు), జిల్లా కార్యదర్శిగా శ్రావణ్ లతోపాటునూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. శ్రీకాకుళంజిల్లా ఎన్నికలను దగ్గరుండి విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడును, నూతన జిల్లా కార్యవర్గాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం,రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు అభినందనలు తెలియజేశారు. జిల్లా కార్యవర్గానికి పలువురు విఆర్వోలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**పలాస, జూలై 20, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-78 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం విజయనగరం జిల్లా గొంట్లం వద్ద గల విష్ణు కన్వెన్షన్ రిసార్ట్ లో కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.సుమారు 47 ఏళ్ల తర్వాత కుటుంబాలతో కలుసుకొని ఆనందంగా గడిపారు.చిన్ననాటి చిలిపి పనులను,జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు.ఆటపాటలతో సంతోషంగా గడిపి కుటుంబ సమాచారాన్ని పంచుకున్నారు.తోటి స్నేహితులు ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్నారు.వచ్చే ఏడాది వారందరూ చదువుకున్న కాశీబుగ్గ హైస్కూల్ లో మళ్లీ కలుసుకునేందుకు నిర్ణయించుకున్నారు.సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్వీ కృష్ణ, ఏ శ్రీనివాసరావు,చాపర సుందర్ లాల్,ఆరిపాక జనార్ధన,ఉప్పాడ సుధాకర్,శాసనపురి గణపతి,ఎంపీ శ్రీనివాసరావు, డి.మహారణ,సుజాత,శాంతి,రమణమ్మ,నిర్మల,రాజ్యం, హైమ, ఆనందమోహన్, ఉమా శంకర్, హరినాథ్,వాసు,తాళాసు ఆనందరావు, అంబిక,ఝాన్సీ,బద్రి కూర్మారావు,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదుర్గాలమ్మ ఆలయం వద్ద ఉన్న చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ !



**మధురవాడ, జూలై 20, మేజర్‌న్యూస్:** మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఆలయ కమిటీ సభ్యులు, చంద్రంపాలెం పెద్దలు, దాతలు , భక్తులు మరియు పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం పి.యం.పాలెం మాసం మరియు అందరి సహకారంతో ఈ సంవత్సరం మార్చి నెల ఆఖరు నుండి నేటి వరకు సుమారు యాభై నుండి అరవై పర్యాయాలు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది, మార్చి నెల నుండి ఈరోజు వరకు ఎండలు ఎక్కువగా ఉండి ఉక్కపోత దారుణంగా ఉండడం వలన జనాలు ఎండ వేడిమికి ఉక్కిరి బిక్కిరి అవుతున్న తరుణంలో ఎండతో రోడ్లపై వాహనాల్లో ప్రయాణం చేసేవారికి, బాటసారులకు , శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులకు కొంత ఉపశమనం కలిగించడం కోసం సుమారు మూడున్నర నెలలు చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు అన్నారు, ముఖ్యంగా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి అన్నీ విధాల సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు, చంద్రంపాలెం గ్రామ పెద్దలకు, దాతలకు, భక్తులకు, పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈరోజు చలివేంద్రం ముగింపు సందర్భంగా మధురవాడ వాస్తవ్యులు బార్ల సుధీర్ కుమార్, స్వప్న దంపతులు సహాయ సహకారాలతో ఈరోజు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, సభ్యులు గుడేల రాజు, బోగవిల్లి రాము, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పీస రామారావు, ఆలయ అర్చకులు పట్నాల మూర్తి శర్మ, ముఖ్య సభ్యులు పిళ్లా అప్పన్న, బొల్ల అప్పారావు, పోతిన రాంబాబు, పొట్నూరి వాసు, సుందర శ్రీను పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం అధ్యక్షులు కె.వి.నాగేశ్వరరావు, సభ్యులు కానూరి శ్రీరాములు, సభ్యులు సోర్నంపూడి గణేష్, బడిగంటి పాండురంగ విఠల్, యన్. షణ్ముఖరావు ఇమంది నాగేశ్వరరావు ఉద్దండం శ్రీనివాసరావు, తీడ తులసి రామ్, కె.శ్రీధర్, పాల్గొన్నారు. మూడు నెలలు పాటు ఆలయ ఆవరణలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీకి సహకరించిన పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం పి.యం.పాలెం అధ్యక్షులు కె.నాగేశ్వరరావు సంఘ సభ్యులకు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు, మూడున్నర నెలలు పాటు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసినందుకు ఆలయం కమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు.

## లంకెలపాలెం జంక్షన్‌లో మరో ప్రమాదం

**పరవాడ, జూలై 20, మేజర్‌న్యూస్:** రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన లారీ సంఘటన స్థలంలోనే మృతి చెందిన మహిళ. స్థానికులు తెలిపిన వివరాల మేరకు లంకెలపాలెం రంగనాయక నగర్ కాలనీకి చెందిన దాసరి ఆదిలక్ష్మి (60) అనే మహిళ సిగ్నల్స్ వద్ద రోడ్డు దాటుతుండగా లారీ క్రింది భాగంలో ఉండడంతో లారీ డ్రైవర్ చూడకుండా సిగ్నల్ వైపు చూస్తూ లారీ నడపడంతో అక్కడికక్కడే మృతి చెందింది. లంకెలపాలెం జంక్షన్ విషయంలో పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, అండ్ బి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రాణాలు ఇక్కడ బలికావాల్సి ఉంటుంది. జంక్షన్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నిలుపుదల చేస్తామంటూ ప్రకటనలతో కాకుండా ప్రజల ప్రాణాలను రక్షించేందుకు సంబంధించిన అధికారులు కృషి చేయాలని అక్కడ ఉన్న ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్‌పై మరో ఉద్యమం




**గాజువాక, జూలై 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు ను ఉపసంహరించుకో కపోతే విద్యుత్ పై మరో ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని సీపీఐ పార్టీ హెచ్చరించింది . స్మార్ట్ మీటర్ల బిగింపు ను వ్యతిరేకిస్తూ ఆదివారం గాజువాక మహిళా రైతు బజారులో సీపీఐ శ్రేణులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలపై అధిక భారం పడే స్మార్ట్ మీటర్ల బిగింపు ను వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె. వనజాక్షి , నాయకులు జి. ఆనంద్ , కె .అచ్యుత రావు , అప్పారి విష్ణు మూర్తి , పిల్లా పద్మ పాల్గొన్నారు.

## కార్మికుల రావలసిన బకాయిలు నిమిత్తం 900 అప్లికేషన్లు



**భీమునిపట్నం, జూలై 20, మేజర్‌న్యూస్:** చిట్టివలస జ్యూట్ మిల్ లో ఐక్యకార్యాచరణ కమిటీ కాకర్లపూడి వరహాలరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. నెల రోజులు క్రితం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో యాజమాన్యం కె.కె. బజోరియా, జె. సి.ఎల్., పి. ఎఫ్. కమిషనర్, నాయకులు, మధ్యన జరిగే చర్చల్లో ఒప్పందం ప్రకారం కార్మికులు కి రావాల్సిన బకాయిలు నిమిత్తం. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కౌంటర్ ఓపెన్ చేసి యాజమాన్యం ప్రతినిధులు కార్మికుల నుంచి తీసుకున్న అప్లికేషన్లు 900 వచ్చినవి. ఇందులో వెరిఫికేషన్ కి కొన్ని వచ్చి వెనక్కి వెళ్లగా వారు ఆల్రెడీ డబ్బులు తీసుకుని మరల రావడం వల్ల సుమారు గా 380.అప్లికేషన్స్ వెనక్కి వెళ్లగా మిగతా అప్లికేషన్స్ కి గ్రాడ్యూటీ, పి. ఎఫ్., ఎఫ్. డి. క్వార్టర్స్ కరెంట్,అప్రెంటిస్, నష్టపరిహారం కార్మికులు అప్లికేషన్లు 520 పైగా అందినవి. పి. ఎఫ్. కి సంబంధించిన అప్లికేషన్లు పి. ఎఫ్. కమిషనర్ కి అందచేస్తామని అలాగే మిగతా అన్నిటికీ కార్మికులకు అమౌంట్ ఎంతవరకు ఇవ్వవలసి వస్తుందో 4 రోజుల్లో క్లారిటీ ఇస్తామని యాజమాన్యం ప్రతినిధి రాంకుమార్ చెపుతున్నారు. కాబట్టి ఇంకా ఒక్క 10 అప్లికేషన్ లు ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం ఎం. ఆర్. ఓ. దగ్గరకు వెళ్ళినవి ఉన్నాయి అవి కూడా అందచేస్తామని తెలియచేసారు. ఆదివారం తో కౌంటర్ క్లోజ్ అయ్యింది అని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చిల్ల వెంకట రమణ, జీరు వెంకటరెడ్డి, మునకాల ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి, కొండపు ఈశ్వరరావు, చిల్ల రామ్ పైడయ్య, సాడి అచ్చారావు, మామిడి గురువులు, బోర రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

# రూ.50 లక్షల నిధులతో కబరస్థాన్ ప్రహరీ నిర్మాణం



**గాజువాక, జూలై 20, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్లోని 66 వ వార్డులో సుమారు 50 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో అజీమాబాద్ సున్ని జామా మసీదు ముస్లిం కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు గోమాడ వాసు, జనసేన నాయకులు గంధం వెంకటరావు, జనసేన ఇంచార్జ్ రమణ, మాజీ కౌన్సిలర్ లంక లత, చెరుకూరి నాగేశ్వరరావు, అజీమాబాద్ సున్ని జామా మసీదు ముతవల్లి మదిన వల్లి, ఎండి ఇషాక్, అన్సర్ వల్లి, మోతి, గున్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, రిజ్వాన్, జాబేద్, సాయిరాం, భాషా, ఇమామ్, లక్ష్మణరావు, నన్న, అన్వర్, మున్వర్, గూడెపు సత్యనారాయణ, స్వర్ణపుడి సత్యనారాయణ, తారకేశ్వరరావు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సత్యసాయి సత్యనారాయణసామూహిక వ్రతాలు



**దేవరాపల్లి, జూలై 20, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దేవరాపల్లి సత్యసాయి ధ్యాన మందిరంలో శ్రీ సత్య సాయి సత్యనారాయణ సామూహిక వ్రతములు ఘనంగా జరిగాయి. కలియుగంలో నామస్మరణే తరుణోపాయమని సత్య సాయి సూచించిన విధంగా సేవలు, భజనలు, వ్రతాలు, నామసంకీర్తన మన జీవితంలో ఒక భాగంగా ఉండాలని అనకాపల్లి జిల్లా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు అన్నారు. 180 మంది భక్తులు ఈ వ్రతాలలో పాల్గొని సత్యసాయి దివ్య ఆశీస్సులు పొందారని ఆధ్యాత్మికంగా మనందరమూ సత్యసాయి చూపిన మార్గంలో పయనించి జీవితాలను సుగమమం చేసుకోవాలని సత్య సాయి సేవా సంస్థల జోన్ ఇంచార్జ్ సి హెచ్ వి రవిశంకర్ అన్నారు. విశాఖపట్నం జిల్లా ఆధ్యాత్మిక మహిళా సమన్వయకర్త యస్.రాధ సత్యసాయి వ్రతాన్ని జరిపించి సత్యసాయి జీవిత విశేషాలను, లీలలను సేవ పూజల విశిష్టతను తెలియజేశారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సత్యసాయి భక్తులు, సభ్యులు పెంటారావు, వెంకటపతి, జగన్నాథం, కన్నబాబు, రమణమూర్తి, రమామణి, మహిళా సేవాదళ్ సభ్యులు బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జూలై 20, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొత్త రోడ్, అక్కివరం గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావడంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్ ను పెంపుదల చేసి ఇంటి వద్దకే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి పింఛన్ పెంపుదల, ఉచిత మూడు గ్యాస్ సిలిండర్, పట్టణ ప్రాంతాల్లో చెత్త పన్ను రద్దు చేయడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించడం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్, తల్లికి వందనం, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణకు ప్రాధాన్యత తో పాటు మరి కొద్దిరోజుల్లో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మండల నాయకులు నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, సర్పంచ్ గురుగుబెల్లి నీలరావు, స్థానిక నాయకులు తాండ్ర హరి, హనుమంతు బాలకృష్ణ, బుడుమూరు సీతారాం, బి .రామ్మోహన్, నాగళ్ళ మురళీధర్, కూన అమ్మాజీ, సనపల చెల్లం నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమమం

### - జగన్ అనుయాయులను వేధించేందుకే లిక్కర్ కేసు

### - తారాస్థాయిలో కూటమి కక్ష సాధింపు

### - వైఎస్ఆర్ సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు




**పలాస, జూలై 20, మేజర్‌న్యూస్:** ప్రజల కిచ్చిన హామీల అమలులో దారుణంగా విఫలమైన కూటమి ప్రభుత్వం.. దాని నుండి దృష్టి మరల్చేందుకు చేపడుతున్న కక్ష సాధింపు చర్యలలో భాగమే..లేని మద్యం కేసును సృష్టించి రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిధున్ రెడ్డి పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడం కూటమి ప్రభుత్వ కుట్రలో భాగమేనని వైఎస్ఆర్ సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. ఆదివారం ఆయన పలాసలో మీడియాతో మాట్లాడుతూ,ఏడాది పాలనలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతున్నందుకే వైఎస్ఆర్ సిపి నేతలను కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని బమ్మిడి దుర్యోధన ఆరోపించారు.లిక్కర్ కేసులో కక్షలు తారాస్థాయికి చేరడం శోచనీయ మన్నారు. లిక్కర్ వ్యవహారంలో ముందుగా 50వేల కోట్లు,మరోసారి 30 వేల కోట్లు,ఆ తర్వాత 18 వేల కోట్లు,ఇప్పుడు 2000 కోట్లు అంటూ కట్టు కథలు కూటమి ప్రభుత్వం అల్లుతుందన్నారు. కొందరు ఉద్యోగులను బెదిరించి,భయపెట్టి వారి మాటలను వాంగ్మూలంగా చూపించి కుట్ర కేసును నడిపిస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ కేసుకు సంబంధించి ఎక్కడైనా డబ్బు సీజ్ చేయడం,పెట్టుబడులు పెట్టినట్లు గాని ఆధారాలు లేకున్నా..నోటి మాటతో కథలు అల్లుతున్నారని ఆయన మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న వ్యక్తులను వేధించడం కోసమే అరెస్టులు చేస్తున్నారన్నారు.లిక్కర్ కేసు దర్యాప్తు సంస్థలు,కోర్టులు చేస్తున్న ట్రయిలు కాదని, ఇది పూర్తిగా చంద్రబాబు నాయుడు.. చేస్తున్న రాజకీయ ట్రయిలు అని విమర్శించారు.ఇలాంటి కుట్రలు చేయడం చంద్రబాబుకు అలవాటే నన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న లిక్కర్ వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లు అమ్ముతున్నారని,సిండికేట్ అయ్యారని,టెండర్ల తర్వాత కమిషన్లు పెంచారని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వం 13 నెలల పాలనలో అక్రమాల అరెస్టులు తప్ప,ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్సీపీకి పెద్దలు,నేతలు,కార్యకర్తలు, అభిమానులపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.ఎంపీ మిథున్ రెడ్డిని రాజకీయ కుట్రలో భాగంగా లిక్కర్ కేసులో ఇరికించారన్నారు.ప్రజల్లో విలువ, ఆదరణను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసుల్లో ఇరికించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వైఎస్ఆర్ సిపి నాయకులు పై ఎన్ని కుట్రలు చేసిన గాని వాటిని ఛేదిస్తామని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల పక్షాన తమ పోరాటం ఆగదని బమ్మిడి దుర్యోధనరావు స్పష్టం చేశారు.

## జూలై 23న శ్రీకాకుళంలో జాబ్ డ్రైవ్

**శ్రీకాకుళం, జూలై 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూలై 23 (బుధవారం) ఉదయం 9 గంటల నుంచి శ్రీకాకుళం పట్టణంలోని అభ్యుదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ ద్వారా మ్యాన్‌కైండ్ లిమిటెడ్ సంస్థలో 50 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నియామకాలకు బీఎస్సీ కెమిస్ట్రీలో 70% మార్కులతో ఉత్తీర్ణత సాధించిన 2023, 2024 మరియు 2025 సంవత్సరాల పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు అని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హత ధ్రువపత్రాల జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 6301045132 నంబరుకు సంప్రదించవచ్చని ఆయన చెప్పారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**మెలియాపుట్టి, జూలై 20, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సంక్షోభంలో ఉన్న రాష్ట్రం కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని కోసమాల పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలోని బందపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల సంక్షేమం గురించి వివరించి కరపత్రాలు అందించారు. ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ధ్యేయమన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులకు కడుపు మండిపోతుందన్నారు. వైకాపా అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. పేదలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ అమలు చేస్తున్నామని అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. భావితరాల భవిష్యత్ కోసం నిరంతం శ్రమించే నాయకులు చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం ఏఎంసీ చైర్మన్ చిన్నింటి గౌరమ్మ, టిడిపి నాయకులు బైరసింగి దినకర్, గణపతి రావు, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ల ప్రమాణ స్వీకారం



**పలాస, జూలై 20, మేజర్‌న్యూస్:** స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆదివారం లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ల ఎకగ్రీవ ఎన్నిక ఘనంగా జరిగింది.ది ఇంటర్ నేషనల్ అసోషియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్స్ పలాస నందు నాలుగు క్లబ్బులు కొనసాగుతుండగా పలన లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాషూ లాండ్ ప్రెసిడెంట్ గా అట్టాడ మాధవరావు,లయన్స్ క్లబ్ పలాస-కాశీబుగ్గ ప్రెసిడెంట్ గా ఎస్ మధుసూదనరావు, లయన్స్ క్లబ్ పాలబుగ్గ ప్రెసిడెంట్ గా బి తరుణ్ కుమార్,లయన్స్ క్లబ్ వనితీ విభాగం ప్రెసిడెంట్ గా టి స్వేతాకుమారిని ఎన్నుకొన్నారు.వీరితో పాటు నాలుగు క్లబ్బులు సెక్రటరీలు,ట్రెజరర్లనూ ఎన్నుకొన్నారు.వీరందరికి జిల్లా చైర్పర్సన్ వివిఎం రావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడుతున్న ఐటిఐ కళాశాలకు వసతిగృహాం కట్టించడం జరిగిందని,జీడి కార్మికులకు అవసరమైన బస్టాండ్ ను నిర్మించామని,లయన్స్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి విశాఖ క్లబ్ నుంచి డిఎస్ఎస్వి వర్మ,జిల్లా పెద్దలు కేవి సుబ్బరాజు,ఎన్ శ్రీనివాసరావు, డాక్టర్ చింతాడ క్రిష్ణమోహాన్,మల్లా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐను కలిసిన దేవరాపల్లి సర్పంచ్



**దేవరాపల్లి, జులై 20, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్ కు కొత్తగా నియమితులైన ఎస్సై వి. సత్యనారాయణని స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువుతో సత్కరించారు. మండలంలో ఉత్తమ సేవలు అందించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, పలు సంఘాల నాయకులు, సిబ్బంది కలిసి నూతన ఎస్సై ను అభినందించారు.

## కృష్ణరాయుడుపేట వద్ద కుంగిన కల్వర్టు

- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- నిలిచిపోయిన దేవరాపల్లి
- విశాఖపట్నం ఆర్టీసీ బస్సులు



**దేవరాపల్లి, జులై 20, మేజర్‌న్యూస్:** పొరుగు జిల్లా వేపాడ మండలం కృష్ణరాయుడుపేట కాలువపై ఉన్న ప్రధాన రహదారిలో భారీ గొయ్యి ఏర్పడింది. దీంతో ప్రమాదం పొంచి ఉండడంతో రహదారికి అడ్డంగా బార్కెట్లు కట్టి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దేవరాపల్లి నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో కీలకమైన కృష్ణరాయుడుపేట వద్ద రైవాడ జీవీఎంసీ కాలువపై నిర్మితమైన వంతెన పూర్తిగా క్షీణించి, ఎప్పుడెప్పుడు కూలిపోతుందో అనే స్థితిలోకి చేరింది. గత కొంత కాలంగా వాహనదారులు, స్థానికులు ఈ వంతెన భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చినా, అధికారులు ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే శనివారం రాత్రి వంతెన పైభాగంలోని ఇనుప నిర్మాణాలు పెళుసు పెడుతున్న తీరును గమనించిన తరువాత అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ వెంటనే చర్యలకు ఉపక్రమించిన వారు, ఆదివారం ఉదయం వంతెనపై ఇనుప కవచాలు అమర్చి భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ మార్గం ద్వారా నిత్యం వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రయాణికులు విశాఖ నుంచి దేవరాపల్లి, ఆనందపురం, వావిలపాడు, కాశీపురం సమీప గ్రామాలకు పయనిస్తూ ఉంటారు. ఇప్పుడు ఈ వంతెన మూసివేత కారణంగా ప్రజలకు ప్రయాణ అవాంతరాలు ఎదురవుతున్నాయి. విశాఖపట్నం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు కృష్ణరాయుడుపేట వద్దే ఆగిపోనున్నాయి. ప్రయాణికులు మిగతా ప్రయాణాన్ని ఆటోలు, ఇతర వాహనాల ద్వారా కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

- పండ్ల జాతి మొక్కలు నాటి ఆదాయాన్ని పొందండి
- మొక్కలు ఇవ్వడానికి మేము సిద్ధం.
- ప్రతి విద్యా సంస్థను ఒక తోటగా తీర్చిదిద్దండి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో



భీమునిపట్నం, జూలై 20, మేజర్ న్యూస్ : మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. ఆదివారం ఉదయం భీమిలి మండలంలోని కేజీబీవీ విద్యాసంస్థలో విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ వారు అందజేసిన పండ్ల జాతి మొక్కలను గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ నేతృత్వంలో నాటడం జరిగింది. అనంతరం జరిగిన మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ పండ్ల జాతి మొక్కలు నాటి ఆదాయాన్ని పొందండి అని ఆయన కోరారు. పండ్ల జాతి మొక్కలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి విద్యా సంస్థను ఒక తోటగా తీర్చిదిద్దండి అని పిలుపునిచ్చారు. కేజీబీవీ విద్యాలయం ప్రిన్సిపాల్ గంగాకుమారి మాట్లాడుతూ తమ విద్యా సంస్థను ఒక నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు. తమ విద్యార్థులంతా పర్యావరణ హితంగా జీవించడానికి అవగాహన నిరంతరంగా వస్తున్నామన్నారు. విద్యార్థులంతా ప్రతిరోజు ఒక గంటపాటు మొక్కలు పెంచడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడారు.

## జనసేన పార్టీ జాలంపల్లి పంచాయతీలో గ్రామ కమిటీ ఎన్నిక



**వి మాడుగుల, జులై 20, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు నియోజకవర్గ ఇన్చార్జ్ రాయపు రెడ్డి కృష్ణ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు శివాజీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది అధ్యక్షులుగా గుమ్మడి అప్పారావు ప్రధాన కార్యదర్శిగా జె దేముడు ఉపాధ్యక్షులుగా కవ్వాల రాజు కార్యదర్శిగా ఎం కన్నయ్య దొర కోశాధికారిగా జి నాని. సెక్రెటరీ గా రేగుల పకీర్ రాజ్. కోశాధికారిగా బి వెంకటేష్ జాయింట్ సెక్రటరీగా కటికి రాజు సమన్వయకర్తలు గా రామి శ్రీనివాసరావు పిన బోయిన మల్లు నాయుడు మెంబర్లుగా చదల కృష్ణ కొర్ర ఈశ్వరరావు నియమించినట్లు గా మండల పార్టీ అధ్యక్షులు శివాజీ స్థానిక విలేకరులకు తెలియజేయడ జరిగింది నూతన కమిటీ అధ్యక్షులు గుమ్మడి అప్పారావు మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుకు నియోజవర్గ ఇన్చార్జి రాయపు రెడ్డి కృష్ణకు మండల పార్టీ అధ్యక్షులు శివాజీ కు ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ అధిష్టానం నాపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానని పార్టీ కి కష్టపడి పని చేస్తానని పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేస్తానని పార్టీలో కార్యకర్త కి ఇబ్బంది రాకుండా చూసుకుంటానని జిల్లా పార్టీ మండల పార్టీ ఆదేశాల మేరకు నేను నడుచుకుంటానని పార్టీ కార్యకర్త కి ఏ కష్టం వచ్చినా సరే ముందు ఉంటానని ఆయన అన్నారు పంచాయతీలో జన సేన పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరి సహాయ సహకారాలతో పార్టీని ముందుకు నడిపిస్తానని అన్నారు.

## యడ్ల శ్యామలరావు మరోసారి బాడంగి తాలూకా అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

**బాడంగి, జూలై 20, మేజర్ న్యూస్:** ఏ పి పి ఆర్ ఎం ఈ ఎ బాడంగి



యూనిట్ తాలూకా అధ్యక్షుడిగా యడ్ల శ్యామలరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల కార్యక్రమానికి విజయనగరం జిల్లా ఏపీ ఎన్జీవో ఎస్ సెక్రటరీ ఆవు సురేష్, ఏ పి పి ఆర్ ఎం ఈ ఏ జిల్లా అధ్యక్షుడు చింతాడ మురళీ, జిల్లా సభ్యులు ఆల్తి రమణ మూర్తి, వర్మ, కె.బి. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఎన్నికల అధికారులుగా పి ఎం. రవికుమార్, లక్ష్మణ్ కుమార్ విధులు నిర్వహించారు. కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: అధ్యక్షుడుగా యడ్ల శ్యామలరావు, ఉపాధ్యక్షురాలుగా డి వి ఎస్ లతా (ఎంపీడీఓ ఆఫీస్, బాడంగి) సెక్రెటరీ గా కె. రవి, జాయింట్ సెక్రటరీగా తెంటు రాంబాబు, ఖజానా దారులు గా యమళి వేణు నాయుడు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్-I: వెంకటరమణ (తెర్లాం మండల పరిషత్ కార్యాలయం) డిస్ట్రిక్ట్ కౌన్సిలర్-II: పి. జ్యోత్స్న (నందబలగ హైస్కూల్, జూనియర్ అసిస్టెంట్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో బాడంగి మరియు తెర్లాం మండలాల్లో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్‌లు, ల్యాబ్ అసిస్టెంట్‌లు, టైపిస్టులు, జూనియర్ మరియు సీనియర్ అసిస్టెంట్‌లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అనంతరం పత్రికా సమావేశంలో అధ్యక్షుడైన యడ్ల శ్యామలరావు మాట్లాడుతూ, “ఇంకొసారి నాకు ఈ బాధ్యత అందినందుకు జిల్లా యూనిట్‌కి మరియు ఉద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు ఉద్యోగులకు ఎదురయ్యే సర్వీస్ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి వెంటనే కృషి చేస్తాను,” అని తెలియజేశారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గం నియామకం



**కొత్తూరు, జులై 20, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధిష్టానం ప్రకటించింది. జిల్లా అధ్యక్షులుగా సిరిపురం తేజేశ్వరరావు, ప్రధాన కార్యదర్సు లు సింతు పాపారావు, పేడాడ సూరపునాయుడు, ఉపాధ్యక్షులు గా ఎనిమిది , కార్యదర్సులు గా ఎనిమిది మందిని నియమించారు. పాలవలస వైకుంతరావు (పలాస ) వెలపుల గోవిందరావు (ఆమదాలవలస )మంగి లక్ష్మీ రెడ్డి (ఇచ్ఛాపురం )లెంక అప్పలనాయుడు (హెచ్చర్ల )తాడేల భూపతి (పాతపట్నం )నడుపూరి లక్ష్మీనారాయణ (టెక్కలి )బైరి అప్పారావు (శ్రీకాకుళం)నారాయణాశెట్టి కల్పన (హెచ్చర్ల )ఉపాధ్యక్షులు గా నియమించారు. వజ్జపర్తి రఘు రాములు (హెచ్చర్ల ) బైపల్లి రాజేశ్వరి (శ్రీకాకుళం )కాపలదమయంతి (పాతపట్నం )పి చంద్రావతి (శ్రీకాకుళం )పైల కావ్య (నరసన్నపేట)పనుకు సూర్యనారాయణ (శ్రీకాకుళం )బీన వంశీ (ఇచ్ఛాపురం )జెన్నీ కుమారి (టెక్కలి ) కార్యదర్సులు గా,వి కే ప్రసాద్ (కోశాధికారి )గా నియమించారు. జిల్లా ఐ టి సెల్ కన్వీనర్ గా రావాడ పురుషోత్తం ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా ఇచ్ఛాపురం కు చెందిన బడే తాతరావు ను నియమించారు. జిల్లా కార్యవర్గంలో ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. ఈ ఏడుగురు కు జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించడం తో భారతీయ జనతా పార్టీ మహిళలకు పెద్ద పీట వేసినట్లయింది.

## వసతి గృహం చెంత - మురుగునీటి చింత..



**నరసన్నపేట, జూలై 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట బాలికల వసతి గృహం ఎదుట, కాలువ నీరు రహదారిపై చేరడంతో విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి తల్లిదండ్రులు తెలియజేశారు.మురుగు కాలువ నీరు ప్రహరీ గోడ పక్కన నిలిచి దుర్గంధం వ్యాపిస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి మీదుగా ప్రయాణం చేసేవారు, ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తుందని వారు వాపోతున్నారు.గ్రామపంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారులు పరిశీలించి, కాలువ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. కాస్త దూరంలో పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, రెవెన్యూ కార్యాలయాలు, పరిసరాల్లో బ్యాంకులకు చేరుకునేందుకు, విలేకరుల కాలనీకి వెళ్లేందుకు ప్రధాన రహదారి అయిన ఈ ప్రాంతం చిద్రమై, శిధిలావస్థకు చేరుకొని, ఈ రహదారి ముఖద్వారం వద్ద పూర్తిగా పాడై గుంతలు ఏర్పడి ఉండడం, కాలువ నీటితో రోడ్డు ఉండడం పట్ల ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాలకులు ఈ రోడ్డుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోంది

**- అభివృద్ధి పేరుతో దోచుకుంటున్న కూటమి నాయకులు**

**- టెక్కలి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్**



**టెక్కలి, జూలై 20, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో రెడ్ బుక్ పరిపాలన నడుస్తుందని టెక్కలి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ పేర్కొన్నారు. మండలంలోని స్థానిక శుభం ఫంక్షన్ హాల్ లో ఆదివారం మండల స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత నేడు ప్రజలకు మోసం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రతి వైసీపీ కార్యకర్త కూడా బాబు షూరిటీ ర మోసం గ్యారంటీ అని కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు మాయమాటలు గురించి ఇంటింటికి ప్రతి కార్యకర్త కూడా తెలియపరచాలని అన్నారు. ప్రతి కార్యకర్తకి వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఓటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోస పూర్విత వాగ్దానాలతో రాష్ట్రములోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, బాబు మోసాలు గురించి ఇంటింటికి వైసీపీ శ్రేణులు వివరించాలని వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరిగాయని చంద్రబాబు పాలనలో మోసం గ్యారంటీ అని అన్నారు. ఒకపక్క అభివృద్ధి చేస్తామని చెబుతూ... మరోపక్క నిధులను మింగేస్తున్నారని ఇదేనా సూపర్ పాలన అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ ఓటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గమనించాలని, ప్రతి ఇంటికి మోసాలు గురించి కరపత్రాల ద్వారా తెలియపరచాలని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించిన వ్యక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి చూస్తే శంకుస్థాపనలు శిలాఫలకాలే మిగులుతున్నాయి కానీ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు అభివృద్ధి పేరుతో నిధులు దోచుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమానాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. వైసీపీ నాయకులను టార్గెట్ చేస్తూ... వారిపై ఎక్కడి పడితే అక్కడ అబద్ధపు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి గురి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అబద్ధపు కేసులు ఎన్ని బనాయించినా వైసీపీ నాయకులు భయపడరని, వారి వెనక వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ అండగా ఉందని ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ధైర్యంతో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు గురించి తెలియపరిస్తే... త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్లా సరోజనమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఆడి పడాల్సిన చిన్నోడికి..పెద్ద కష్టం

**- బోన్ మ్యారో వ్యాధితో బాలుడు అవస్థ**

**- మంచం పట్టిన కుమారుడు..**

**సాయం కోసం తల్లిదండ్రులు ఎదురుచూపు**







**సంతబొమ్మాళి, జూలై 20, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో వడ్డితాండ్ర పంచాయితీ కొత్తూరు గ్రామానికి చెందిన మండల రామచంద్ర, జానికి దంపతులకు పిల్లలలో మూడో సంతానం అబ్బాయి కావడంతో తల్లిదండ్రులు మురిసిపోయారు. బుడి బుడి అడుగులతో ఇంట్లో సందడి చేస్తుంటే వారు సంబరపడిపోయారు. కానీ వారి సంతోషం ఎక్కువకాలం నిలవలేదు. వారి అబ్బాయి మండల వేణు (10) మాయదారి బోన్ మ్యారో సమస్య ఉందని డాక్టర్లు నిర్ధారించడంతో కన్నవారు వాపోయారు. ఇప్పుడు ఆ బాబు 7వ తరగతికి వచ్చాడు వయసు పెరిగే కొద్దీ జబ్బు పెరిగి పెద్దదవుతుంది తల్లితండ్రులు కుమిలి పోతున్నారు. వేణు ను కాపాడుకోవడానికి తల్లిదండ్రులు తిరగని ఆసుపత్రి లేదు, మొక్కని దేవుడు లేడు. టెక్కలి, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రిల చుట్టూ తిరిగారు. తండ్రి కండ్ర కులస్తులు , కుల రిత్యా. చేపల వేట చేసి సంపాదించిన డబ్బులతోపాటు, అప్పులు చేసి మరీ వైద్యం అందిస్తున్నారు. ఇటీవల సమస్య ఎక్కువ కావడంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారి స్థోమతకు మించి వైద్యం అందించారు. స్వగ్రామం కొత్తూరు నుండి ఆస్పత్రికి వెళ్లేందుకు కనీసం రవాణా ఖర్చులకు సైతం డబ్బులు లేక నానా కష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం వేణు వైద్యానికి డబ్బులు లేక ఇంటిలోనే ఉన్నాడు. వేణుకు అత్యవసరముగా అలోజెనిక్ హెమటో పోయిటిక్ స్టెమ్ సెల్ మార్పిడి చేపించాలని వైద్యులు చెప్పారు. అందుకు సుమారుగా రూ. 25 లక్షల ఖర్చు అవుతుందని వైద్యాధికారులు చెప్పారని తల్లిదండ్రులు తెలిపారు.

ఆదుకోవాలని అభ్యర్థన:- ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ కొడుకును కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. వైద్యం చేయించ లేని పేదరికంలో ఉన్నవారికి దాతల సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎవరైనా దాతలు దయతలచి వేణు చిన్నాన అకౌంట్ నెంబర్ 110159410496, పేరు మండల ఉమా కాంత్ బెహరా, కెనరా టెక్కలి, ఐఎఫ్ఎస్ సి కోడ్ CNRB0004563 కు గాని , కుటుంబ సభ్యుల ఫోన్ పే నెంబర్ 9177672387 ( ఉమా కాంత్ బెహరా) కు దాతల సహాయం అందించవలసిందిగా కోరుతున్నారు.

## సలానా ఢిలేశ్వరరావు అదృశ్యంపై కేసు నమోదు



**నందిగాం, జూలై 20, మేజర్‌న్యూస్:** మండలం దిమ్మిడి జోల గ్రామానికి చెందిన సలానా ఢిల్లీశ్వరరావు ఈనెల 12వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆయన కుమారుడు తిరుపతిరావు శనివారం ఫిర్యాదు చేశారని దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ చిన్నారావు. పేర్కొన్నారు శ్రీకాకుళంలో తన మనవడు గాయత్రీ కళాశాలలో చదువుతున్నాడని అక్కడకు వెళ్తానని ఇంటి వద్ద నుంచి బయలుదేరి ఇంతవరకు ఇంటికి రాలేదని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ భూమిని రక్షిస్తాం అక్రమ కట్టడాన్ని తొలగిస్తాం




**గాజువాక, జూలై 20, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్. గాజువాక బీసీ రోడ్డు లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్న కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని గాజువాక తహసిల్దార్ శ్రీనివాస్, జోన్ 6 టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట్రావు మేజర్ న్యూస్ కు తెలిపారు. సర్వే నెంబరు 82 లోని సుమారు 250 గజాలలో దొంగ కాగితాలతో స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం కబ్జాదారులపై శనివారం సూర్య దినపత్రికలో కథనం వెలువడిన సంగతి తెలిసిందే. ఈ కబ్జాపై గాజువాక తహసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా కొద్ది సమయం ఇస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది కొరత ఉందని ఆయన అన్నారు. జోన్ 6 టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట్రావును వివరణ కోరగా తక్షణమే చర్యలు చేపడతామన్నారు. కాని శనివారం సాయంత్రం వరకు ఆయన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఈ పరిణామాలతో గాజువాక టౌన్ ప్లానింగ్ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కయ్యారని వినిపిస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అవుతున్నాది. జీవీఎంసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్న కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం



**టెక్కలి, జూలై 20, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం టెక్కలి ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి ఉపకరణాల కోసం సుమారు రూ.3.50 కోట్ల నిధులను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేయడం హర్షణీయమని ఆయన అభినందించారు. టెక్కలి డివిజన్‌లోని ఆల్ ఇన్ కో సంస్థ తయారు చేసిన రూ.73 లక్షల విలువైన 352 ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.500 నుంచి రూ.6000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కిడ్నీ, లివర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడిన వారికి రూ.15,000 పింఛన్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మోటార్ వాహనాలను అందించిన ఘనత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.